నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com    అక్షరనిజం నగరనిజం    తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 333 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 20 గురువారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## నర్కూడలో ఘనంగా ఛత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు

- పార్టీలకు అతీతంగా శివాజీకి నివాళి అర్పించిన నేతలు
- బైక్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు నీరటి రాజు ముదిరాజ్, గడ్డం శేఖర్ యాదవ్,బీజేపీ సీనియర్ నేతలు నానా వల్ కుమార్ యాదవ్, కనకమామిడి కిట్టు, సున్ని గంటి సిద్ధులు
- హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు





రాజేంద్రనగర్, ఫిబ్రవరి,19,(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ లో మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం నాడు హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి డుకలు అందరిలో దేశభక్తి భావాన్ని నింపాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డం శేఖర్ యాదవ్ (శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు), నీరటి రాజు ముదిరాజ్, బీజేపీ సీనియర్ నేతలు సున్ని గంటి సిద్దులు (నర్కూడ మాజీ సర్పంచ్), నానావల్ కుమార్ కుమార్ యాదవ్, కనకమామిడి కృష్ణ అలియాస్ కనకమామిడి కిట్టు, బురుకుంట సంజీవ, కాంగ్రెస్ నేతలు నీరటి శేఖర్ ముదిరాజ్,అశోక్, శ్రీనివాస్ తదితర నేతలు ఈ వేడుకల్లో పాల్గొని చత్రపతి శివాజీ మహారాజ్ నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ జోహార్ జోహార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం నర్కూడ చౌరస్తా నుండి చారిత్రక అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయం వరకు పార్టీలకు అతీతంగా నాయకులంతా బైక్ ర్యాలీ చేపట్టారు. శివాజీ చిత్రపటాలతో కూడిన జెండాలు చేత పట్టుకొని చత్రపతి శివాజీ మహారాజ్ జిందాబాద్ జిందాబాద్ నాయకులు నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. జెండాలు... అజెండాలను పక్కనపెట్టి పార్టీలకు అతీతంగా నిర్వహించిన ఈ వేడుక ప్రజల్లో దేశభక్తి భావాన్ని నూరిపోసింది.

**• హనుమాన్ యూత్ అసోసియేషన్ నేత కు నీరటి రాజు సన్మానం**

పార్టీలకు అతీతంగా దేశభక్తి తో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన హనుమాన్ యూత్ అసోసియేషన్ నాయకులను కాంగ్రెస్ సీనియర్ నేత నీరటి రాజు అభినందించారు. ఈ మేరకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ధీరత్వానికి మారుపేరు ఛత్రపతి శివాజీ -బీజేపీ సీనియర్ నేత కనకమామిడి కిట్టు-




రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19(నగరనిజం ప్రతినిధి):మరాఠా పోరాటయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ ధీరత్వానికి మారుపేరు వంటి వారని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కనకమామిడి కృష్ణ అలియాస్ కనకమామిడి కిట్టు పేర్కొన్నారు. నేటి యువత శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని పోరాటపటిమను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ చౌరస్తా వద్ద హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో బీజేపీ సీనియర్ నేత కనకమామిడి కృష్ణ అలియాస్ కనకమామిడి కిట్టు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో కనకమామిడి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనకమామిడి కృష్ణ అలియాస్ కిట్టు...మహారాష్ట్ర గడ్డమీద పుట్టిన పోరాటయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శం కావాలి అన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి మొగల్ సామ్రాజ్య పతనాన్ని శాసించిన గొప్ప యోధుడు శివాజీ మహారాజ్ అని ఆయన పేర్కొన్నారు. నేటి యువత శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని శివాజీ మహారాజ్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కనకమామిడి కిట్టు పిలుపునిచ్చారు.

## సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నారాయణపేట,ఫిబ్రవరి 19, ( నగర నిజం ):హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని పీస్ ఏంజెల్స్ హై స్కూల్‌లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల యజమాన్యం శివాజీ యొక్క చరిత్రను వివరిస్తూ మౌర్య సామ్రాజ్య మరాఠీ యోధునిగా శివాజీ పట్టాభిషేకం 350 ఏళ్ల సందర్భంగా శివాజీ మహారాజ్ మన నారాయణపేట ప్రాంతంలో లోకాయ పల్లి రాణీ లక్ష్మీ సంస్థానానికి శివాజీ మహారాజ్ వచ్చారు 1677వ సంవత్సరంలో అదేవిధంగా శ్రీశైలం ప్రాంతాలలో పర్యటించినట్లు మన పూర్వీకులు ఆనవాళ్లు ఉన్నాయి విద్యార్థులు కూడా శివాజీ మహారాజ్ స్ఫూర్తి తీసుకోవాలని మన స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. అదేవిధంగా మరికల్ పట్టణంలోని ఇంద్ర గాంధీ చౌరస్తా వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మరికల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎం వేణుగోపాల్, మహేష్ కుమార్, కోసూరు రవి తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపేట జిల్లా కలెక్టర్ ఏవోకి వినతి



నారాయణపేట,ఫిబ్రవరి 19, (నగరనిజం ):నారాయణపేట జిల్లా కలెక్టర్ ఏవోకి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో మాలలు 15 లక్షల మాత్రమే ఉన్నారని 2011 జనాభా లెక్కల ప్రకారం గా తీసుకోవడం జరిగింది ఇది సరైనది కాదని జాతీయ మాలల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హన్మంతు తెలంగాణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం సరైనది కాదని నారాయణపేట జిల్లా జిల్లా అధ్యక్షులు బైరంపల్లి నారాయణ ప్రభుత్వానికి డిమాండ్ విసిరారు తెలంగాణ రాష్ట్రంలో రాబోయే కాలంలో మాలలకు ఎవరైతే అన్యాయం చేసినారు వారికి తగిన గుణపాఠము చెప్పే సమయము ఆసన్నమైనదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు అన్నారు ఐదు శాతం ఉన్న రిజర్వేషన్ మాలలకు ఎనిమిది శాతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు పార్లమెంటులో బిల్లు పెట్టకుండా తెలంగాణ రాష్ట్రానికి వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పడం సరైనది కాదు అన్నారు ఒకసారి ఉషా మేరా కంటి వేసి ఎస్సీ వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు కొట్టివేయడం జరిగింది ఇది రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నదని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా ఇప్పటి జనాభా తీసుకుంటే 50 లక్షల కు కొద్దిగా తక్కువగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఈరోజు కలెక్టర్ ఏవో గారికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా మెమొరం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీనివాస్ మల్లేష్ బ్యాగరి శ్రీనివాసు పాల్గొనడం జరిగింది.

## కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో మెట్రో కారిడార్ ఏర్పాటు చేయాలి ప్రజా సంఘాల డిమాండ్



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19,( నగర నిజం): జగద్గిరిగుట్ట కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పారిశ్రామిక షాపూర్ నగర్ పారిశ్రామిక వాడ బొంతపల్లి పారిశ్రామిక వాడవరకు విస్తరించిన కుత్బుల్లాపూర్ నుండి గండి మైసమ్మ సూరారం షాపూర్ నగర్ బాలానగర్ వై జంక్షన్ కూకట్పల్లి వరకు మెట్రో కారిడార్లు ఏర్పాటు చేయాలని దీనివలన పేద ప్రజలకు కార్మికులకు రవాణా సౌకర్యం ఏర్పడుతుందని గత పది సంవత్సరాల నుండి బాలనగర్ నుండి గండి మైసమ్మ వరకు విపరీతమైన రద్దీ ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని రేవంత్ రెడ్డి. మేడ్చల్ షామీర్పేట కారిడార్లు విస్తరిస్తున్నారని దానిలో భాగంగానే ఫ్లై ఓవర్ నుండి వై జంక్షన్ వరకు కారిడార్ విస్తరించాలని గత టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలంగాణ ప్రజా సంఘాల నాయకులు ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్. జాతీయ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు భూదల అమర్ బాబు. జాతీయ దళిత సేన అధ్యక్షులు జేమ్స్. జై భీమ్ సేన అధ్యక్షులు మంచినీటి అంజన్న.దళిత ఐక్యవేదిక కన్వీనర్ ఎన్ వై అశోక్.కార్మిక నాయకుడు ఏం జనార్ధన్.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుకి వినతి పత్రం అందజేశారు. అనంతరం స్పందించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రభుత్వ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

- చింతల్ డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ రాజా సదానందం.



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19, (నగరనిజం): భారతదేశ న మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని. చింతల్ డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ రాజా సదనందం. అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఎన్ ఎల్ బి నగర్ పోచమ్మ టెంపుల్ వద్ద కప్పెర శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి. రాజా సదానందం పాల్గొన్నారు . అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ యోధుడు వీరుడు మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన వీర ఘనుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో. పత్తి సతీష్ రాజేష్ చారి. మహిపాల్ రెడ్డి. జితేందర్ రెడ్డి. ప్రభాకర్ గుప్తా.వెంకటేష్ గౌడ్. జగన్ గౌడ్.అఖిల్.సాయి గౌడ్.రాజబ్రహ్మం. నరేష్ ముదిరాజ్.అశోక్.రాం సాయి. రమేష్.తులసి రామ్. రజిత. హేమలత.నాగలక్ష్మి.అనురాధ.పవన్ కుమార్. శ్రీనివాస్ గౌడ్. పాల్గొన్నారు.

## సీఎం ఏ.రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

- ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి



నారాయణపేట,ఫిబ్రవరి 19,(నగరనిజం):నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 21వ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటనకు నారాయణపేట నియోజకవర్గం లోని మండలాలో ని నుంచి గ్రామాల వారిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం 1గంటలకు సీఎం ఏ.రేవంత్ రెడ్డి గారు నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకుంటారని, మెడికల్ కాలేజీ ఆవరణలో నూతనంగా చేపట్టిన 100 పడకల మెడికల్ కాలేజీ, ఎంసీహెచ్ విభాగం (తల్లీబిడ్డల కేంద్రం)తోపాటు నర్సింగ్ కళాశాల, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో నడపనున్న పెట్రోల్ బంక్ ను ప్రారంభించడం, జిల్లా మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం జరిగే పబ్లిక్ మీటింగ్ లో సీఎం ఏ. రేవంత్ రెడ్డి ఇన్ చార్జి మంత్రి దామోదర ఉమ్మడి మహబూబ్ నగర్ శాసనసభ్యులు అందరూ పాల్గొంటారని, పెద్ద ఎత్తున నారాయణపేట నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై వెంకట్రామిరెడ్డి, మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య గౌడ్, ఉక్కు వెంకట్ రాములు, ఆనంద్ కుమార్ గౌడ్, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, మహమ్మద్ రఫీ,బాల్రాజు, నీరటీ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19, (నగర నిజం):చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు జీడిమెట్ల డివిజన్ మాజీ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పులి బలరాం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సభ్యులు పులి బలరాం మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రతి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చేసిన సేవలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో.129 డివిజన్ అధ్యక్షులు కేశవ్ యాదవ్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కోడి ఆదిత్య, బీజేఎం నాయకులు సందీప్, మనీష్, మహేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జంగంపేట గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



జిన్నారం మండల్ జంగంపేట గ్రామం ఫిబ్రవరి 19. (నగర నిజం ప్రతినిధి అంజి ముదిరాజ్) జిన్నారం మండలం జంగంపేట గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ హనుమాన్ మందిరం నుండి ఉదయం 9 గం"ల హిందూ బంధువులందరూ కలిసి శివాజీ మహారాజ్ జయంతి ర్యాలీ విజయవంతం చేసి హిందూ బంధువులను ఏకం చేసిన జంగంపేట్ గ్రామ ప్రజలు జైశ్రీరామ్ జై జై శ్రీరామ్

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు



కొల్లాపూర్ ఫిబ్రవరి 19 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాన్ గల్ మండలంలోని పాఠశాలలోని విద్యార్థులు 34వ కబడ్డీ అసోసియేషన్ గేమ్స్ లో డిస్ట్రిక్ట్ నుండి స్టేట్ కు ముగ్గురు సెలెక్ట్ అయ్యారు. వీళ్ళు 20వ తారీకు నుండి 23వ తారీకు వరకు వికారాబాద్లో జరిగేటటువంటి స్టేట్ కబడ్డీలో పాల్గొంటారు. వీరు కబడ్డీని మ్యాట్ పై ఆడతారు.వారికి షూస్ లేనందున హెడ్మాస్టర్ విజయలక్ష్మి, పీడిశ్యామల తమ సొంత ఖర్చులతో అమ్మాయిలకు షూస్ ఇప్పించడం జరిగింది.

## రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం అండగా ఉంటుంది

- **భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం అందిస్తాం**
- **భూసేకరణకు రైతులు సహకరించాలి**




నారాయణపేట, ఫిబ్రవరి 19, ( నగర నిజం ):మక్తల్ - పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న భూసేకరణ సర్వే కు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, సూచించారు. ఎమ్మెల్యే నివాసంలో చేపట్టిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నారాయణ పేట్ జిల్లా వాసుల దశాబ్దాల కళ అయిన 69 జీవోను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంగా నామకరణం చేస్తూ.. ఈ పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. మక్తల్ ప్రాంతం నుంచే నీటిని ఎత్తిపోసి మక్తల్ పరిధిలోని జక్లేర్, గుడిగండ్ల, ఉట్కూరు మండలం తో పాటు నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలకు ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. అయితే రాజకీయ విపక్షాలు దురుద్దేశంతో రైతులను రెచ్చగొట్టి భూసేకరణ అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని, వారి ఉచ్చులో రైతులు పడవద్దని సూచించారు. ప్రస్తుతం సర్వే జరుగుతుందని, ఈ సర్వే జరిగితేనే ఎవరి పొలాలు కోల్పోతాయో తెలుస్తుందని, ఈ సర్వే ని అడ్డుకోవద్దని సూచించారు. భూములు కొల్పోయే రైతులకు వంద శాతం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు నష్టపరిహారం అందించేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు ప్రభుత్వంతో కొట్లాడి నిధులు మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు. వేల ఎకరాలకు సాగునీరు అందించే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పంచలింగాల నగేష్, గద్వాల రవికుమార్, బోయ నరసింహ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోపన్‌పల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ 395 జయంతి వేడుకలు

- **భారతదేశానికి,హిందూ సామ్రాజ స్థాపన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు శివాజీ**



ఫిబ్రవరి 19,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఉత్సవ కమిటి తరుపున ఘనంగా నిర్వహించడం జరిగింది,శివాజీ మహారాజ్ విగ్రహంను నూతన రంగులతో,కాషాయం తోరణాలతో,బంతిపూలతో అలంకరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ జయంతి నీ ఉద్దేశించి ఆయన భారతదేశానికి,హిందూ సామ్రాజ్య స్థాపనకు చేసిన సేవలను మహిళల పట్ల ఆయన చూపిన గౌరవంను ఉత్సవ కమిటీ నిర్వాహకులు,గ్రామయువకులు కొనియాడారు.అనంతరం అరటి పండ్లు,స్వీట్స్ పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు కమ్మరి రామాచారి,కోట్ల విజయభాస్కర్ రెడ్డి,గ్రామ మాజీ ఎంపీటీసీ బాల్ రాజు,కాటం రాజవర్ధన్ రెడ్డి,ఆనంద్ రఘువర్ధన్ రెడ్డి,నాగి రెడ్డి,ఉప్పరి రమేష్,మహేష్ రెడ్డి,గొల్ల రాములు,ఉప్పరీ రాములు,మహేందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,అనంతి తిరుపతి రెడ్డి,వడ్డే ప్రసాద్,భరత్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, శివాజీ ఉత్సవ సమితి నిర్వాహకులు కుమ్మరి బుచ్చన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 12 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ మరికల్ గ్రామపంచాయతీ దుకాణాలకు టెండర్లు లేవు!?

- **పట్టించుకోని జిల్లా అధికారులు**




నారాయణపేట,ఫిబ్రవరి 19, ( నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన దుకాణాలకు నేటికీ గడుస్తున్న గ్రామపంచాయతీ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోక టెండర్లు వేయలేని పరిస్థితి దాపరించిందని అధికారుల పనితీరుపై విమర్శిస్తున్నారు. నేటికీ ఒక్కరోజు కూడా నారాయణపేట జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ దుకాణాలను పరిశీలించిన దాఖలాల్ మరికల్ గ్రామ విమర్శిస్తున్నారు. మరికల్ మండల పరిషత్ గ్రామపంచాయతీ అధికారులు మరికల్ గ్రామపంచాయతీ దుకాణాల గురించి ఒక్క రోజు కూడా పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. గత 12 సంవత్సరాలుగా దుకాణాలకు సంబంధించి కిరాయిలు ఎవరికి ఇస్తున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా స్థాయి అధికారులు నేటికైనా స్పందించి మరికల్ గ్రామపంచాయతీ దుకాణాలకు టెండర్లు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మరికల్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గ్రామాలలో రోడ్లు శుభ్రంగా ఉండాలి



- **మరికల్ మండల ఎంపీవో పావని**

నారాయణపేట,ఫిబ్రవరి 19(నగరనిజం): గ్రామాలలో ప్రతి వార్డు శుభ్రంగా ఉండేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు పని చేయాలని మరికల్ మండల ఎంపీఓ పావని అన్నారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలోని పలు వార్డులలో ఆమె పరిశీలించారు. వార్డులలో ఉన్న చెత్తాచెదారాలను ప్రతిరోజు తొలగించే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేయాలని ఆమె కోరారు. గ్రామంలోని ప్రతి వార్డులలో గల మొక్కలకు రెండు రోజులకు ఒకసారి నీళ్లు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## -హుడా కాలనీకి కృష్ణా జలాలు సరఫరా చేయండి - సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్

- **గణేష్ గుప్తా ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందజేసిన తీగల శివ ముదిరాజ్**



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీ వాసులకు కృష్ణా జలాలు సరఫరా చేయాలని ప్రముఖ సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్.గణేష్ గుప్త ఆధ్వర్యంలో బుధవారం నాడు హుడా కాలనీ వాసులతో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్. ఈ మేరకు తాగునీటి సమస్యతో పాటు రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు తీగల శివ ముదిరాజ్. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీ సమీపం నుండే కృష్ణా జలాల పైప్ లైన్ ఉన్నప్పటికీ ఇక్కడికి ప్రజలకు తాగునీరు అందడం లేదని ఆయన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణా జలాల సరఫరా లేకపోవడంతో కాలనీవాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శివ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే వేసవికాలంలో ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని హుడా కాలనీవాసులకు కృష్ణా జలాలను పంపిణీ చేయాలని ఆయన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హుడా కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్య అధ్వానంగా తయారైందని తీగల శివ ముదిరాజ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాలనీలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.

- **తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

శంషాబాద్ హుడా కాలనీవాసుల తాగునీటి కష్టాలను తీర్చడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భరోసా ఇచ్చారు. హుడా కాలనీకి కృష్ణా జలాలు పంపిణీ చేసే విషయమై సంబంధిత హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులతో చర్చిస్తారని ఆయన కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్.గణేష్ గుప్త, స్థానిక నేతలు భోలేనాథ్ శేఖర్ గౌడ్, బూనేటి రాజు, శ్రీనివాస్ రెడ్డి, సాయి, కే.విశ్వనాథ్, భాస్కర్ రెడ్డి, మహమ్మద్ బాబా, భాస్కర్ (మీసేవ), శ్రీకాంత్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ప్రైమ్ కేర్ ఆస్పత్రి

- **పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించాలి**
- **కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి, నారాయణరెడ్డి**





మహేశ్వరం ఫిబ్రవరి 19 (నగరనిజం) పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా ప్రైమ్ కేర్ ఆస్పత్రి యాజమాన్యం నిత్యం అందుబాటులో ఉండేలా కృషి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రైమ్ కేర్ ఆస్పత్రిని ఆయన హాస్పిటల్ యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి అచ్చంపేట ఆమనగల్ కడ్తాల్ తదితర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఆసుపత్రిని నిర్మించడం ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన కొనియాడారు. పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన తెలిపారు. హైదరాబాద్ శ్రీశైలం రహదారి రానున్న రోజుల్లో నాలుగు లైన్ల రహదారిని నిర్మించేలా ప్రణాళికల రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున ప్రజలకు అందుబాటులో ఆసుపత్రిని ఏర్పాటు చేసినందుకు యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి బిజెపి నాయకులు తల్లోజు ఆచారి బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంటెకర్ మధుమోహన్ సభావట్ కృష్ణ నాయక్, బొక్క జంగారెడ్డి, సభావట్ లచ్యా నాయక్, డాక్టర్ ఎస్ ఎం పాష, డాక్టర్ వసంత లక్ష్మి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ జీవితాన్నిఆదర్శంగా తీసుకోవాలి



నారాయణపేట,ఫిబ్రవరి19,(నగరనిజం): నారాయణపేట జిల్లాలోనిజాజాపూర్ ఉన్నత పాఠశాలలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని శివాజీ యువజన సంఘం కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శివాజీ చిత్రపటానికి పూలమాలను సమర్పించి పూజా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ నాయకులు మల్లేష్ మాట్లాడుతూ బాల్యం నుండి ఎంతో క్రమశిక్షణగా ఎదిగి ఉన్నత విలువలతో జీవించిన శివాజీ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల, గురువుల సాంగత్యంలో శివాజీ ఎదిగారని, పరిపాలన విధానంలో చక్కని ఆదర్శనీయులని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు అభిలాష్, సాయి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల సమక్షంలో ఖమ్మం ఎం.పి.రామసహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు



ఖమ్మం :ఫిబ్రవరి 19,(నగర నిజం ప్రతినిధి):ఎదులాపురం మున్సిపాలిటీ పెద్దతండా నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో మోఫి మానసిక వికలాంగుల సమక్షం లో ఖమ్మం ఎం పి రామసహాయం.రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మానసిక వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు అలాగే వారికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ శ్రీ తొంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మానసిక వికలాంగులు ఖమ్మం ఎం పి రామసహాయం రఘురాం రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అలాగే భూక్యా సురేష్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల ప్రియాంక పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు రాయల కృష్ణ వేణి ప్రతిభా రెడ్డి సుకన్య పి ఎస్ ఆర్ యూత్ అధ్యక్షులు దుంపాల రవి కుమార్ ఎదులాపురం మున్సిపల్ నాయకులు కందుకూరు వెంకట్నారాయణ బుజంగ రెడ్డి తోట చిన్న వెంకట్ రెడ్డి భాస్కర్ మోహన్ సంగయ్య వెంకటేష్ శేష్ రెడ్డి నగేష్ పుల్ల రావు ఖాజా మియా వెంకట్రములు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## పేద.మధ్యతరగతి ప్రజలను లూటీ చేయడమే 2025-26 బడ్జెట్

- సిపిఎం మండల కార్యదర్శి కీలుకానీ.లక్ష్మణ్.




కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19,(నగర నిజం):కేంద్ర బిజెపి ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఐ. సిపిఎం, మాస్లైన్.పార్టీల ఆధ్వర్యంలో బుధవారం షాపూర్ నగర్ రైతు బజార్ దగ్గర నిరసన కార్యక్రమము నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమములో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూభారీ పెట్టుబడులు,మౌలిక సదుపాయాల విస్తరణ లక్ష్యాలుగా ఉన్న బడ్జెట్‌తో సామాజిక సేవలు,పేదలు, నిరుద్యోగ యువత,రైతాంగం, వ్యవసాయ కూలీలకు ఒరిగేదేమీ లేదనీ ప్రజలకు వినియోగ సామర్థ్యం,కంపెనీలకు పెట్టుబడి సామర్థ్యం పెరిగే ప్రణాళికలు రచించ బడతాయని ఆశించారు.2016లో నోట్ల రద్దు తర్వాత ఈ రెండు అంశాలూ నానాటికీ బలహీన పడుతున్నయనీ ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజలను ఓటు బ్యాంకుగా పరిగణించి,ఓట్లు రాల్చుకోవడానికి బడ్జెట్‌ను ఉపయోగించుకునేల కనిపిస్తోంది.బీహార్ గురించిన బడ్జెట్ ప్రతిపాదనలే దీనికి ఉదాహరణ. దేశంలో ఉపాధికల్పనకు వెన్నెముక లాంటి చిన్న మధ్యతరహా పరిశ్రమలు . దాదాపు 23 కోట్లమందికి బతుకుదెరువు కల్పిస్తోంది.కానీ ఈ పరిశ్రమలు అనేక , సంస్థాగత లోపాలు,పరిమితులు, బంధనాలతో మగ్గుతున్నాయి. దేశంలో కనీసం మూడోవంతు శ్రామికులకు ఉపాధి కల్పిస్తున్న ఈ పరిశ్రమలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాయి జీఎస్టీ పేరుతోటి కేంద్రం చిన్న పరిశ్రమలను దివాలా తీయించి చిన్న పరిశ్రమల ఊసే లేకుండా చేసే ప్రయత్నం జరుగుతుంది. దేశంలో 200 మంది శతకోటేశ్వరులపై నాలుగు శాతం సంపదపన్న ప్రవేశపెట్టి కార్పొరేట్ పన్నులు పెంచాలని వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర హామీ కల్పించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50 శాతం కేటాయింపులు పెంచాలని ఆరోగ్య, విద్యారంగాలకు జిడిపిలో మూడు శాతం చొప్పున కేటాయించాలని, స్కీం వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్ర వాటాను పెంచాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో.సిపిఎం మండల కమిటీ సభ్యులు ఈ దేవదానం, పీ అంజయ్య, డి కరుణాకర్, కే శీను ఆర్ స్వాతి, సిపిఐ మండల నాయకులు కే స్వామి, నరసింహ రెడ్డి, జార్జ్, సుంకిరెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు వి.ప్రవీణ్, జి వెంకన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ నగర కార్యవర్గ నియామక పత్రాలు అందించిన పుచ్చకాయల



ఖమ్మం ,ఫిబ్రవరి 19:( నగరనిజం ప్రతినిధి ): సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం కార్యాలయంలో ఏర్పాటు చేసినాకార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఓబీసీ నగర ఉపాధ్యక్షులుగా బత్తుల వీరబాబు దనాల కోట రవి కుమార్ మాదారపు హరినాథ్ 2 టౌన్ అధ్యక్షులుగా కాశిని శ్రీనివాసరావు లుగా నియమింప బడిన వారికి నియామక పత్రాలు అందచేశారు ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ రాబోయే కాలం బీసీ లదేనని బీసీలు ఐకమత్యంగా ఉండి చట్ట సభలలో వారికి రావాల్సిన రిజర్వేషన్లు సాధించుకునేదాక పోరాడాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల పక్షపాతి అని ప్రభుత్వం బీసీ ల కోసం చేసే కార్యక్రమాలు నూతనంగా ఎన్నికైన బీసీ నాయకులు ప్రతి గడపకు తీసుకెళ్ళాలని కోరారు నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కులగణన కార్యక్రమం యొక్క ప్రాధాన్యత, దాని వల్ల బీ సి లకు ఒనగూరే ప్రయోజనాలను ప్రతిఒక్క బీసీ బిడ్డలకు వివరించాల్సిన బాధ్యత మనపైన ఉన్నదని దీని పై ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ టి ఏ ఖమ్మం జిల్లా డైరెక్టర్ గజ్జెలి వెంకన్న మైనారిటీ విభాగ నగర అధ్యక్షులు అబ్బాస్ భాయ్ 50 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీరెడ్డి రమేష్ చింతల వెంకన్ రాచకొండ పిచ్చయ్య

## వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా కోటపాటి రుక్మారావు






ఖమ్మం, ఫిబ్రవరి19,(నగర నిజం ప్రతినిధి):ఖమ్మం జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు గా కోటపాటి రుక్మారావును మరియు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .జిల్లా టీఎన్జీవోల సంఘం భవనం లో టీఎన్జీవో సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్, వసతి గృహ సంక్షేమ అధికారుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి గౌస్ హష్మీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘానికి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా టీఎన్జీవోస్ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కె.దుర్గాప్రసాద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన వసతి గృహ సంక్షేమ అధికారుల సర్వసభ్య సమావేశంలో 2025-2028 సంవత్సరాలకు గాను ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కోటపాటి రుక్మారావు, కార్యదర్శిగా నెల్లూరి నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా బజ్జూరి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ గా కంభం.తిరుపతిరావు, వైస్ ప్రెసిడెంట్ లు గా కె.వీరభద్రరావు, ఎస్.వెంకట్ రెడ్డి, ఎం.కోమలి, జాయింట్ సెక్రటరీలుగా కె.వెంకటేశ్వరరావు, ఆర్.నాగరాజు, పి.మాధురి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్.నాగమణి పబ్లిసిటీ సెక్రటరీ జి.వినోద, స్పోర్ట్స్ సెక్రటరీ ఐ.జోస్న , ఆఫీస్ సెక్రటరీ టీ.స్టాలిన్, ఈసీ మెంబర్లుగా జి.వెంకటేశ్వర్లు, ఎం.వెంకటకృష్ణ, పి.కృష్ణ కిరణ్, జై.నరసింహారావు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వసతి గృహ సంక్షేమ అధికారులకు సమస్యలు అధికంగా ఉంటాయి కావున మీరందరూ సంఘటితంగా ఉండాలని, సంఘానికి సేవ చేసిన వ్యక్తులకు తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని, ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందిస్తూ ఉద్యోగ సమస్యలు పరిష్కారంలో ఫోరం నాయకులు ముందుండాలని, వసతి గృహ సంక్షేమ అధికారులకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే టీఎన్జీవోస్ దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారుల ద్వారా అలాంటి సమస్యలను సరైన రీతిలో పరిష్కరిస్తామని తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ వసతి గృహ సంక్షేమ అధికారుల సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని తెలియజేశారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గౌస్ హస్మి మాట్లాడుతూ హాస్టల్స్ కి సంబంధించి డైలీ మెనూ విషయంలో కానీ, డైట్ బిల్లలకు సంబంధించిన విషయాల్లో గాని, మరియు ఇతర సమస్యల్లో గానీ ఎప్పటికప్పుడు టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ గారి దృష్టికి తీసుకువెల్లి వారి సహకారంతో అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి అతి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు తాళ్లూరి.శ్రీకాంత్, వై.రమేష్,కరణ్ సింగ్, బి.చంద్రశేఖర్, రాధాకృష్ణ, శ్రీధర్ సింగ్, వై.శ్రీనివాసరావు, అశ్లాం, ఎన్.విజయ, యం.విరన్న, కృష్ణ, హాస్టల్ ఫోరమ్ రాష్ట్ర సెక్రటరీ మాధవ్ గౌడ్, ముజాహిద్, మహేందర్ శ్రీనివాస్, భద్రీ ప్రసాద్ ఖమ్మం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ,వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

- మల్కాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- తాండూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్




నగరనిజం, తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 19 :మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠా వీరుడు, యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆర్సి గౌడ్ అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని వివేకానంద యువజన సంఘం, చత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మల్కాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాండూరు మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ యోధుడు వీరుడు మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన వీర ఘనుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రఘురామ్ రెడ్డి, బీవీ రెడ్డి, రాజగోపాల్ రెడ్డిమాజి సర్పంచ్ విజయ లక్ష్మి పండరి,గని కార్మిక సంగం అధ్యక్షులు యెస్. పండరి, శంషుద్దీన్,మాజీ గ్రంథాలయచైర్మన్ మురళి కృష్ణ గౌడ్,యువజన సంగం అధ్యక్షులు పీట్ల నర్సిములు,యువజన సంగం సభ్యులు చిరంజీవి, చత్రపతి శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు మహేష్,మాజి ఎంపీటీసీ రఘు తదితరులు పాల్గొన్నారు.

## 15 నెలల తరువాత ప్రజలు గుర్తుకు వచ్చారా.. కేసీఆర్?

- టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్



హైదరాబాద్ ఫిబ్రవరి 19 (నగరనిజం న్యూస్ )15 నెలల తరువాత ప్రజలు గుర్తుకు వచ్చారా అని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూటిగా ప్రశ్నించారు. బుదవారం గాంధీ భావన లో మెడియా సమావేశం లో మాట్లాడుతూ . అసెంబ్లీ లో ప్రజల గొంతుకగా మాట్లాడుతారని ఆశించామన్నారు. బీజేపీ పార్టీ లోపలకార ఒప్పందం తోనే ఎంఎల్సీ ఎన్నికల్లో పోటీచేయలేదన్నారు. ప్రభుత్వం ప్రాతిష్ఠాత్మికగా కులగణన చేస్తే కనీసం కేసీఆర్ స్పందన లేదు.. ప్రతిపక్ష నాయకుడి పాత్ర పోచించడం లో పూర్తి విఫలం అయ్యారని విమర్శించారు. కెసిఆర్ కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాజకీయ నాటకం ఆడుతున్నారని,కెసిఆర్ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బీజేపీ పార్టీ కి బీ టీమ్ వ్యవరింస్తుందన్నారు. BRS భవన్ కు కెసిఆర్ వస్తే అదేదో అద్భుతం లాగా మాట్లాడుతున్నారు.. కెసిఆర్ brs భవన్ వస్తే బూడిద కూడా రాలదు. కెసిఆర్ ప్రజల విశ్వాసాలను కోల్పోయిన వ్యక్తి అని అన్నారు. తెలంగాణ రాష్టంను పది ఏళ్లు స్వంత ఆస్తి లాగా వ్యరించారని దుయ్యబట్టారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కులగణన చేస్తే కేసీఆర్ స్పందన లేదు.. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తుంది.. బీసీ ల పై కేసీఆర్ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి పక్ష నేతగా కేసీఆర్ తన భాధ్యత ను విస్మరించుకున్నారు.. లి కేసీఆర్ తెలంగాణ లో వ్యాలిడిటీ అయిపోయిన టాబ్లెట్ లాంటి వారు.. ఆయన టాబ్లెట్ తెలంగాణ లో పని చేయదు. కెసిఆర్ ప్రజల కోసం సలహాలు సూచనలు ప్రభుత్వం కోరిన స్పందన లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తుంది.. వచ్చే పది ఏళ్లు కాంగ్రెస్ అధికారం లో ఉంతుందన్న ధీమా వ్యక్తం చేశారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టిపిసిసి లేబర్ సెల్ నూతన నియామకాలు



హైదరాబాద్ ఫిబ్రవరి 19 (నగరనిజం న్యూస్ )ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ల ఆదేశాల మేరకు బుదవారం టి పి సి సి లేబర్ సెల్ చైర్మన్ రాంబాగ్ ప్రకాష్ గౌడ్ మరియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టి పి సి సి లేబర్ సెల్ అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగిన టి పి సి సి లేబర్ సెల్ సమావేశం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన లేబర్ సెల్ నియామకాలు చేపట్టడం జరిగింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా టి పి సి సి - లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి గా కర్కాల ఉపేందర్ రెడ్డి , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టి పి సి సి - లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా మండల సంపత్ కుమార్ గౌడ్ , కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం టి పి సి సి - లేబర్ సెల్ అధ్యక్షులు గా కావలి గోపాల్ , మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం టి పి సి సి - లేబర్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాయిపేట మల్లేష్ లను నియమించారు నియామక పత్రాలు టి పి సి సి లేబర్ సెల్ చైర్మన్ రాంబాగ్ ప్రకాష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం తో ఈ పదవి ఇచ్చిన టి పి సి సి లేబర్ సెల్ చైర్మన్ ఆర్. ప్రకాష్ గౌడ్ మరియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో కార్మిక విభాగం బలోపేతం చేస్తు కార్మికుల సామాజిక న్యాయం మరియు సమస్యలు పరిష్కారానికి పోరాడతామని అలాగే భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులు, సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన అర్హులైన కార్మికుల సమస్యలు పరిష్కారాని కై కృషి చేస్తామని తె లిపారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి లేబర్ సెల్ నాయకులు .సుజీత్ గాంధీ ( లేబర్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ) సప్పిడి భాస్కర్ (కో ఆర్డినేటర్ సోషల్ మీడియా),.సాయిపేట శ్రీనివాస్, అశోక్ రెడ్డి, నవీన్ ముదిరాజ్, ప్రశాంత్, గుండా వినోద్ కుమార్, ఎండీ నయీమ్, సన్నీ, దనేష్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు క్రీడా పోటీలు

- విద్యార్థులు హక్కుల గురించి తెలుసుకోవాలి
- సమాజంలో అబ్బాయిలను అమ్మాయిలను సమానంగా చూడాలి
- మహిళ శిశుసంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారిని ఉమా హారతి






వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 నగర నిజం :వికారాబాద్ జిల్లాలోని మహిళా శిశుసంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడవో పది సంవత్సరాల వేడుకలో భాగంగా వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని కేజీబీవీ పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, కోకో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వికారాబాద్ కేజీబీవీ పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ( మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిని) శ్రీమతి ఉమా హారతి గారు పాల్గొని ఆటలు పోటీలను ప్రారంభించడం జరిగింది. కబడ్డీ, కోకో జట్టుతో మొదట మండల్ లెవల్లో ఆడించి మండల్ లెవల్లో గెలుపొందిన వారిని నియోజకవర్గం లెవెల్లో ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో కబడ్డీ మరియు కోకో మొదటి స్థానంలో నిలిచిన దారూర్ కేజీబీవీ విద్యార్థులు. కార్యక్రమం లో అసిస్టెంట్ కలెక్టర్ ( మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిని )ఉమా హారతి మాట్లాడుతూ అమ్మాయిలు అన్ని రంగాల్లో అబ్బాయిలను మించి రాణించాలని, సమాజంలో ప్రతి తల్లిదండ్రులు అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా చూడాలని అన్నారు. విద్యార్థులు తమ హక్కులను తెలుసుకొని తమ హక్కులను పొందుకొని జీవించాలని దృఢ సంకల్పంతో ప్రతి విద్యార్థి ఉండాలని అన్నారు, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో విద్యార్థినిలు సమాజంలో ధైర్యంగా నిలబడాలని అన్నారు. చదువు తో పాటు ఆటలు, కూడ చాలా ముఖ్యం అని అన్నారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గంలోని కేజీబీవీవిద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు మహిళా సాధికారత బృందం పాల్గొనడం జరిగింది.

## చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

- భారత దేశం కోసం,హిందూ సామ్రాజ్య నిర్మాణం కోసం పోరాడిన యోధుడు శివాజీ
- సొంత ఖర్చులతో విగ్రహం ఏర్పాటు చేసిన ప్రేమ్ కుమార్ ను అభినందించిన ఎమ్మెల్యే జియంఆర్





ఫిబ్రవరి 19 (నగరనిజం ప్రతినిధి): భరతమాత ముద్దుబిడ్డ, హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు చత్రపతి శివాజీ అని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు.బుధవారం దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ గ్రామంలో శివాజీ విగ్రహావిష్కరణ కి ముఖ్య అతిథిగా విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. మరాఠా సామ్రాజ్య స్థాపనకు కృషిచేసిన యోధుడు చత్రపతి శివాజీ అని,చత్రపతి శివాజీ లాంటి వీరులు,మనదేశంలో జన్మించడం గర్వించదగ్గ విషయమని అలాంటి మహనీయులకు యువత ఆదర్శంగా తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు.అనంతరం గ్రామ ప్రజలు, ఎమ్మెల్యే ,శివాజీ విగ్రహ దాత ప్రేమ్ కుమార్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి,కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,భారత్, గోపాల్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ కోటేశ్వర దేవాలయ ఆశ్రమ శివ స్వాములు పాదయాత్రలో భాగంగా నాగర్ కర్నూల్‌లో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

- శివ స్వాముల అధ్యక్షుడు ఉప్పరి భీము,
- ప్రధాన కార్యదర్శి నీలి వెంకటేష్



నగరనిజం,తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 19 : వికారాబాద్ జిల్లా పాత తాండూర్ శ్రీ కోటేశ్వర దేవాలయ ఆశ్రమ శివ స్వాములు పాదయాత్రలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్ లో చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ స్వాములు మాట్లాడుతూమొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠా వీరుడు, యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ భరతమాత ముద్దుబిడ్డ, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని శివ స్వాములు అన్నారు. ఈ కార్యక్రమంలో శివ స్వాముల అధ్యక్షుడు ఉప్పరి భీము, ప్రధాన కార్యదర్శి నీలి వెంకటేష్,గురుశ్వములు ఉప్పరి నర్సింలు, ఎం.రవి,టి. శ్రీహరి, జె.నర్సైంలు, సిహెచ్ ప్రసాద్, జి.అశోక్,జి. సాయి, పి.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలను పరిశీలించిన కమిషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్



నారాయణపేట,ఫిబ్రవరి 19,( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని, మండలంలోని అప్పక్ పల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలను బుధవారం కమిషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మరియు జాతీయ ఆరోగ్య మిషన్ ( ఎన్ హెచ్ ఎం ) ఆర్. వి.కర్ణన్ పరిశీలించారు. ఈ నెల 21 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణ పేట పర్యటన సందర్భంగా బుధవారం నారాయణ పేటకు వచ్చిన ఆయన అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాల ను పరిశీలించి, సీఎం పర్యటన నేపథ్యంలో కళాశాలలో జరిగే ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో చర్చించారు. అనంతరం కలెక్టర్ తో కలిసి నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని, పాత బస్టాండ్ లోని ప్రభుత్వ చిన్నపిల్లల ఆసుపత్రిని సందర్శించి ఆయా ఆసుపత్రులలో రోగులకు అందిస్తున్న సేవల గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# సర్వమత ప్రజలందరినీ ఆదరించిన వాడు చత్రపతి శివాజీ

- పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ నారగోని



హైదరాబాద్ ఫిబ్రవరి 19 (నగర నిజం న్యూస్ )చత్రపతి శివాజీ సర్వమత ప్రజలని ఆదరించాడని అతను ధర్మానికి కట్టుబడి ఉన్నాడని అధర్మాన్ని ధైర్యంతో ఎదుర్కొన్నాడని దేశభక్తిని చాటిన మాతృ భక్తుడు ఛత్రపతి శివాజీ అని పొలిటికల్ జస్టిస్ చైర్మన్ కొనియాడారు. ఛత్రపతి శివాజీ 395 వ జన్మదిన సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఐపిసి క్యాంప్ ఆఫీస్ లిబర్టీ ప్లాజా లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నారగోని ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నేటి యువతకు చత్రపతి శివాజీ స్ఫూర్తి అని కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని తల్లిని గౌరవించాలని చత్రపతి శివాజీ జీవిత చరిత్ర ద్వారా స్ఫూర్తి లభిస్తుందని తెలిపారు. ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ తన పాలనలో ప్రజలకు ఉపయోగపడే సంస్కరణలు చేపట్టాడని ఆ రోజుల్లోనే రెవెన్యూ సంస్కరణలు చేశారని సామాజిక న్యాయం పాటించాడని,కుల మత ప్రాంతాలకు అతీతంగా తనను నమ్ముకున్న వాళ్ళందరికీ న్యాయం చేశారని తెలిపారు.

# కులాంతర వివాహము చేసుకున్న జంటకు ప్రోత్సాహక బహుమతి అందజేత

- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట, ఫిబ్రవరి 19, (నగర నిజం ):నారాయణపేట జిల్లాలో ని దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామానికి చెందిన అనిల్. మమత కులాంతర వివాహం చేసుకుని పోత్సాహుమతి కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు అతడు కొత్సాహక బహుమతి మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపదనలు పంపగా వారికి రు.2.50 రెండు లక్షలయాబై వేల రుపాయల ప్రోత్సాహక బహుమతి మంజూరి కాగా అట్టి చెక్కును అబ్దిదారులకు నారాయణ పేట శాసన సభ్యురాలు డా.పరికరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలిపారు పెట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ శివారెడ్డి మాజీ చైర్మన్ నాగరాజు డైరెక్టర్ బోయశరణప్పతో పాటుగా జిల్లా కార్యాలయ సిబ్బంది పూజారి నర్సింహులు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన పేట కలెక్టర్, పేట ఎమ్మెల్యే



నారాయణపేట, ఫిబ్రవరి 19, ( నగర నిజం ): నారాయణపేట నియోజకవర్గంలో 21న మధ్యాహ్నం 1 గంటలకు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన మహోత్సవాన్నికి విచ్చేయుచున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ.ఎనుముల రేవంత్ రెడ్డిగారి సభ ఏర్పాట్లను పరిశీలించిన నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,జిల్లా కలెక్టర్ గారు,జిల్లా ఎస్పీ గారు,నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డిగారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి రూ, 2లక్షలకోట్లు కేటాయించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు




నారాయణపేట,ఫిబ్రవరి 19( నగర నిజం ):కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలవడానికి వ్యవసాయ కూలీలకు, పేదలకు అనేక వాగ్దానాలు ఇచ్చి, సంక్షేమ పథకాలు ప్రకటించి ఎన్నికల్లో గెలిచిన తర్వాత వాటిని అమలు చేయకుండా కూలీలను, పేదలను మోసం చేయడం పాలకులకు పరిపాటిగా మారిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు విమర్శించినారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశం పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం పాటుపడతామని చెప్పి మొన్న ప్రకటించిన బడ్జెట్లో సంక్షేమ రంగంతో పాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా నిధులు తగ్గించారని అన్నారు. ఉపాధి హామీకి 2లక్షల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉంటే కేవలం 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఎలా కరెక్ట్ అని ప్రశ్నించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పెద్ద ఎత్తున కూలీలను తగ్గిస్తూ పనులు కలిపించడం లేదని, చేసిన పనికి వారం వారం వేతనాలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా తగిన నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు , పట్టణ కేంద్రాలలో ఉపాధి హామీని అమలు చేస్తామని, ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, దళితులకు 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని సూచించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ జిల్లాలో పేదలు సాగుచేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు.భూముల పట్టాలకోసం రానున్న కాలంలో పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. సమామవేశంలో జిల్లా అధ్యక్షులు బాలప్ప, శివకుమార్, శ్రీనివాస్,ఆనంద్,శరణబస్సప్ప,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యానికి బాలుడు బలి

- బాలుడి మృతితో కుటుంబంలో విషాదం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (నగర నిజం) : ఆర్టీసీ ప్రయివేట్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి ఏడేళ్ల బాలుడు బలి అయ్యాడు. రోడ్డు పక్కనుంచి నడుచుకుంటూ వెళుతున్న బాలుడిని బస్సు ఢీ కొనడంతో గాయాలపాలైన బాలుడిని ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. బుధవారం బషీరాబాద్ మండలంలో జరిగిన,ఈ సంఘటన వాళ్ళ కుటుంబంలో విషాదం నింపింది. చనిపోయాడని వైద్యులు తెలపడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం,బషీరాబాద్ మండలంలోని టాకీ తాండాకు చెందిన రాథోడ్ వెంకటేష్ కుమారుడు రాథోడ్ శ్రీరామ్(7) చదువుకుంటున్నాడు.బుధవారం సాయంత్రం తాండాలోని రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళుతుండగా తాండూరు నుంచి క్యాద్గీర వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు(టీఎస్ 34 టీఏ 6545) డ్రైవర్ నిర్లక్ష్యంగా,అజాగ్రత్తగా నడిపిస్తూ బాలుడిని ఢీకొట్టాడు. ఈ క్రమంలో బస్సు కింద పడిన శ్రీరామ్ తలకు, ఛాతి భాగంలో గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బస్సును అడ్డగించి గాయాలపాలైన శ్రీరామ్ ను 108 సాయంతో తాండూరులోని మాతా శిశు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలని సూచించారు. కొద్ది సేపటికే బాలుడు శ్రీరామ్ మృతి చెందాడు.దీంతో బాలుడు తల్లిదండ్రులు బోరున విలపించారు. ఈ సంఘటన స్థానికులను కంటతడి పెట్టించింది. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. మరోవైపు ప్రమాదానికి కారణమైన బస్సును స్థానికులు బషీరాబాద్ పోలీస్టేషన్‌కు తరలించారు. అజాగ్రత్తగా నడిపించిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



చౌటుప్పల్ ఫిబ్రవరి 19 (నగరనిజం) :చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రచార విభాగ్ కాసం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ 1630 ఫిబ్రవరి 19వ సంవత్సరం వైశాఖ మాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలోషాహాజీ,జిజియాబాయి దంపతులకు జన్మించాడు.శివాజీ తల్లి జీజియ బాయ్ యాదవ్ క్షత్రియ వంశమునకు చెందిన ఆడ పడుచు.శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమి పైన, ప్రజల పైన ప్రేమ కలుగునట్లు విద్యాబుద్ధులు నేర్పింది. చిన్నప్పటినుండి భారత రామాయణ,మహాభారత, బలి చక్రవర్తి గాథలు చెప్పి వీర లక్షణాలు మొలకింప చేసింది. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లి వద్దనే నేర్చుకున్నాడు.శివాజీ పట్టాభిషేకముజూన్ 6, 1674న రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ ఛత్రపతి అని బిరుదును ప్రదానం చేసారు. కొన్నాళ్ళకు 50,000 బలగంతో దక్షిణ రాష్ట్రాల దండయాత్రచేసి వెల్లూరు, గింగీలను సొంతం చేసుకున్నాడు. 27 ఏళ్ళపాటు యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సువిశాల మరాఠా హిందూ సామ్రాజ్యాన్ని నెలకొల్పిన ఛత్రపతి శివాజీ మూడు వారాలు తీవ్ర జ్వరంతో బాధపడి ఏప్రిల్ 3, 1680 న మధ్యాహ్నం 12 గడియలకు రాయఘడ్ కోటలో మరణించాడు.తరువాత శివాజీ పెద్ద కొడుకయిన శంబాజీ రాజ్యాన్ని చేపట్టి మొగలలను సమర్థవంతంగా ఎదుర్కొని రాజ్యాన్ని పాలించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

- మరికల్ లో ఘనంగా ర్యాలీ



నారాయణపేట, ఫిబ్రవరి 19, (నగరనిజం): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి స్వగృహంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఐ టీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి గారు, గద్వాల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా





నారాయణపేట జిల్లాలోని చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మరికల్ మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, బిజెపి మండల మంగలి వేణుగోపాల్, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగుంది వీరన్న, మరికల్ మాజీ సర్పంచ్ కే.గోవర్ధన్, విశ్వ హిందూ పరిషత్ నాయకులు కూ సూరు రవి, పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, టైసన్ రాఘవేంద్ర, హరీష్ కుమార్, గోవర్ధన్, చెన్నయ్య, రాజేష్, మహేష్, స్వామి శెట్టి, వైడి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాల్లో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్ : తూప్రాన్ లో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు భూమన్న జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో చత్రపతి ఘనంగా చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాయిబాబా గౌడ్ నరసింహారెడ్డి , సీనియర్ జర్నలిస్టు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ గౌడ్,జిల్లా నాయకులు రసమ్మల వెంకట్ ,షాడా కోటేశ్వరరావు , మన్నే సాయికుమార్ టౌన్ జనరల్ సెక్రటరీ పోతరాజు శరత్ ,టౌన్ వైస్ ప్రెసిడెంట్ బి. సంపత్ గౌడ్ ఏ మధుసూదన్ ,బూత్ ప్రెసిడెంట్ వి .నవీన్ యాదవ్ , ఎస్ రాకేష్ ,చందు తదితరులు పాల్గొనడం జరిగింది.**

# ఘనంగా రామయపల్లిలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు





మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్: రామయపల్లి గ్రామంలో ఘనంగా 395వ చత్రపతి శివాజీ 395 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన యూత్ సభ్యులు. కార్యక్రమంలో,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి శివకృష్ణ గౌడ్, చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు వీ సాయికిరణ్ గౌడ్, సాయిబాబు గౌడ్, పవన్, నర్సింగ్ ,సాయిరాం, నరేష్ ,సందీప్ ,శివ, పవన్, భాస్కర్ ,బాబు, కిగౌడ్ తదితరులు పాల్గొన్నారు .పాల్గొన్నారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## మల్లన్న ఆలయ నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోండి- శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్

- చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ను కలిసిన పెద్ద షాపూర్ గ్రామస్తులు
- ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత
- కాచారం పద్మమ్మ కుటుంబ సభ్యులు ఉద్దేశ్యపూర్వకంగా ఆలయ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని అధికారులకు ఫిర్యాదు





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ వద్ద మల్లన్న స్వామి ఆలయ నిర్మాణం పనులకు అడ్డు తగులుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. కొందరు ఉద్దేశ్యపూర్వకంగా మల్లన్న స్వామి ఆలయ నిర్మాణం పనులను అడ్డుకోవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆలయ నిర్మాణం పనులను అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ సారథ్యంలో పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన ప్రజానీకం బుధవారం నాడు శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పెద్ద షాపూర్ లోని సర్వే నంబర్ 244 లో కాచారం పద్మమ్మ కుటుంబానికి రెండు ఎకరాల అసైన్మెంట్ భూమి ఉన్నదని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ తెలిపారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా కాచారం పద్మమ్మ రెండెకరాల అసైన్మెంట్ భూమిని జిల్లా హరిచందర్ అనే వ్యక్తికి విక్రయించినట్లు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ తో పాటు గ్రామస్తులు శంషాబాద్ ఎమ్మార్వో దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అసైన్మెంట్ భూమిని పద్మమ్మ కుటుంబ సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా విక్రయించిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు పీఓటి చట్టం కింద అట్టి భూమిని స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. ఈ మేరకు పీఓటి చట్టం కింద స్వాధీనం చేసుకున్న రెండు ఎకరాల అసైన్మెంట్ భూమి లో నుండి 1.14 ఎకరాల భూమిని శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ భవనానికి కేటాయించిన అధికారులు 20 గుంటల భూమిని ఫైర్ స్టేషన్ కోసం కేటాయించినట్లు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ వివరించారు. ఇది పోను మిగతా 6 గుంటల భూమి ప్రభుత్వ ఆధినం(భూమిని కొనుగోలు చేసిన హరిచందర్ ఆధీనం) లో ఉన్నట్లు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ రెవెన్యూ అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో మల్లన్న గుట్టపై పూర్వీకుల నుండి కొనసాగుతున్న ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టాలని పెద్ద షాపూర్ గ్రామస్థులు భావించారని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. ఇందుకోసం రెవెన్యూ అధికారుల అనుమతితో సర్వే నెంబర్ 244 లోని ప్రభుత్వ అసైన్మెంట్ స్థలంలో ఆలయ నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులతో పాటు గ్రామపంచాయతీ అధికారుల అనుమతి తీసుకోవడం జరిగిందని వివరించారు. ఈ మేరకు అధికారుల అంగీకారం తోనే అక్కడ మల్లన్న స్వామి ఆలయాన్ని నిర్మిస్తుండగా కాచారం పద్మమ్మ తో పాటు ఆమె కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణం పనులను అడ్డుకుంటున్నారని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ తరుణంలో గ్రామస్తుల కోసం నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయ నిర్మాణం పనులను ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకుంటున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎల్లయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఎక్కడైనా ప్రభుత్వ స్థలాల్లోనే ఆలయాలను నిర్మిస్తారని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన వారిలో చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ తో పాటు బి మహేందర్, బి కృష్ణ యాదవ్, జి వెంకటేష్ తదితర గ్రామస్తులు ఉన్నారు.

## రామోజీ అడ్డు గోడలు కూల్చుతాం !

- రామోజీ ఫిలింసిటీలో ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి
- ఫిలింసిటీలోని పేదల భూముల్లో గుడిసెలు వేస్తాం
- రామోజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- చర్చల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదు
- ఒక్కరికీ ఇంటి స్థలం ఇవ్వకున్న చూస్తూ ఊరుకోం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 ( నగరనిజం ) : రామోజీ అడ్డుగోడలు బద్దలు కొట్టయిన పేదల ఇళ్ళ స్థలాలు దక్కించుకుంటామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదన్నారు. 2007లో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల సర్టిఫికెట్ ఒకటి రద్దయిన ఊరుకోబోమని హెచ్చరించారు. సీపీఐ(ఎం) నాయకత్వంలో బుధవారం ఆర్డీవో సమక్షంలో రామోజీ ఫిలింసిటీ యాజమాన్యంతో జరగాల్సిన చర్చలకు నాగన్ పల్లి, పోల్కంపల్లి రాయపోల్, ముకునూరు గ్రామాల నుంచి వందలాది మంది పేదలు తరలివచ్చారు. ఈ చర్చలు విఫలం కావడంతో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు లక్షలాది ఎకరాల భూములను ధారాధత్వం చేస్తోందన్నారు. ఫార్మాసిటీ, ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ పేరుతో వేల ఎకరాల భూములను పేదల నుంచి గుంజు కుంటుందన్నారు. కానీ గత 17 సంవత్సరాలుగా ప్రభుత్వమే ఇచ్చిన ఇళ్ల స్థలాలలోకి పేదలు అడుగు పెట్టకుండా అడ్డుకుంటున్న రామోజీరావు యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను వెంటనే చూపాలని డిమాండ్ చేశారు. కానీ అధికారుల తీరు రామోజీ యాజమాన్యానికి ఊడిగం చేసే విధంగా ఉందని మండిపడ్డారు. గత 17 సంవత్సరాల కాలంలో ఈ ఇండ్ల స్థలాలు లబ్ధిదారుల్లో ఎంతమంది చనిపోయారు? ఎన్ని కుటుంబాల యువకులు ఉద్యోగాలు సంపాదించారు? ఎంతమంది నిజంగా ఇల్లు లేని వారు ఉన్నారన్న వివరాలను సర్వే చేసి ఆ మేరకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. ఇప్పటికే ఇండ్ల స్థలాలు సర్టిఫికెట్ ఇచ్చిన వారందరికీ స్థలాలు చూపాల్సిందేనని డిమాండ్ చేశారు. ఏ ఒక్కరి ఇంటి స్థలాన్ని రద్దు చేసిన ఊరుకోబోమనీ అధికారులను హెచ్చరించారు. గతంలో ఆర్డీవో, పోలీసుల సమక్షం రామోజీరావు యాజమాన్యం లిఖితపూర్వకంగా ఇచ్చిన ఒప్పంద పత్రాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తమ ఆక్రమణలో ఉన్న 20 ఎకరాల పేద ఇండ్ల స్థలాలకు బదులు, మరో ప్రాంతంలో 25 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇస్తామని ఒప్పంద పత్రాలు రాసి ఇచ్చిన ఎందుకు ఆ హామీని నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. ఓవైపు ఇండ్ల స్థలాలున్న పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్న తరుణంలో ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డపడుతున్న రామోజీ ఫిలింసిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావాలనే రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యానికి వత్తాసు పలికేందుకే చర్చలు వాయిదా వేస్తున్నారన్నారు. అధికార యంత్రాంగం ఇదే విధంగా చర్చలను వాయిదా వేస్తూ పోతే తమకు కేటాయించిన స్థలంలోనే లబ్ధిదారులతో గుడిసెలు వేయించి రామోజీ ఫిలింసిటీ యాజమాన్యం నిర్మించుకున్న గోడలను బద్దలు కొడతామని హెచ్చరించారు. అంతేకాకుండా రామోజీరావు ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను కూడా ఆక్రమిస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగల్ల భాస్కర్, సామెల్ మాట్లాడుతూ.. రామోజీ కబంధ హస్తాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించడానికి సీపీఐ(ఎం) వెనకాడబోదని అన్నారు. అధికార యంత్రాంగా నిర్లక్ష్యమే కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని విమర్శించారు. కావాలనే ఇబ్రహీంపట్నం ఆర్డీవో పేదలకు, రామోజీ ఫిలింసిటీ యాజమాన్యానికి మధ్య జరగాల్సిన చర్చలను వాయిదా వేస్తున్నారన్నారు. తమకు కేటాయించిన స్థలంలోనే ఇండ్లను నిర్మించుకుంటామని హెచ్చరించారు. పేదల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తున్న సీపీఐఎం నేతలపై, పేదలపై ఎన్ని కేసులు విధించి.. నిర్బంధాలు ప్రయోగించిన వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఈ ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేసే శక్తులను సైతం పోరాడుతామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్, కే.జగన్, ఈ నర్సింహ, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పంది జగన్, పి.అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు టి.నర్సింహ, మండల కమిటీ సభ్యులు ఏ వెంకటేష్, సిహెచ్ నర్సింహ, ఏ నర్సింహ, ఆనంద్, నాయకులు నీరుడు బిక్షపతి, అశోక్, యాదయ్య, కరుణాకర్ రెడ్డి, రఘు, ధనేశ్వర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో శివాజీ సేన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





- ముఖ్య అతిథిగా పాల్గొన బిజెపి నాయకులు నల్ల జయశంకర్ గౌడ్

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 19, (నగర నిజం ): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ సేన నిర్వహించిన ర్యాలీలో వీ హెచ్ పి బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు నల్లజయశంకర్ గౌడ్. పాల్గొని చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తూ జోరుగా నినాదాలు చేశారు ఈ ర్యాలీలో బిజెపి నాయకులు నల్ల జయశంకర్ గౌడ్. ఆకుల సతీష్. పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ మొఘల్ సామ్రాజ్యాన్ని చీల్చి చెండాడిన గొప్ప రాజ్యాధిపతి చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. దేశం గర్వించదగ్గ యోధుడు మరాఠా వీరుడు సూర్యుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన

- ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు
- హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి







నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 19 :వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని మల్కాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఛత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మల్కాపూర్ గ్రామ ప్రజలు, యువత ఛత్రపతి శివాజీ మహారాజ్" విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న , గ్రామ నాయకులకు ప్రతి ఒక్కరికి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డీ.సీ.సీ.బీ వైస్ చైర్మన్ రవి గౌడ్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు మురళీ గౌడ్, రాజు గౌడ్, మల్కాపూర్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ ఎం.పీ.టీ.సీ రఘునాథ్ రెడ్డి, రవి షిండే, తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సీ సెల్ అధ్యక్షుడు ఆర్.సీ గౌడ్, ఘని కార్మిక సంఘం అధ్యక్షుడు పండరి, ఛత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## రవిఫుడ్ ఫ్యాక్టరీలో నలిగిపోయి "కార్మికురాలు మృతి"

- ప్యాకింగ్ మిషన్ బెల్టులో చీర కొంగు చిక్కుకొని అనిత అనే కార్మికురాలు దుర్మరణం
- భర్త ఫిర్యాదుతో కమలా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ 2 యాజమాన్యం పై కేసు నమోదు చేసిన మైలార్ దేవ్ పల్లి పోలీసులు





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని కాటేదాన్ రవి ఫుడ్స్ ఫ్యాక్టరీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలో పనిచేస్తున్న అనిత అనే కార్మికురాలు ప్రమాదవశాత్తు ఫ్యాక్టరీ లోని ప్యాకింగ్ మెటీరియల్స్ షిఫ్టింగ్ బెల్ట్ మిషన్ లో చెప్పుకొని ప్రాణాలు కోల్పోయింది. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన కాటేదాన్లోని రవి ఫుడ్స్ (కమల ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ 2) లో బుధవారం నాడు చోటుచేసుకుంది. ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తన భార్య మృతి చెందింది అంటూ మృతురాలి భర్త ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఫ్యాక్టరీ యాజమాన్యం పై కేసు నమోదు చేశారు.మైలార్ దేవ్ పల్లి ఎస్సై సత్య కుమార్ కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనిత (30) అనే మహిళ గత కొంతకాలంగా కాటేదాన్ లోని రవి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ (కమల ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ 2) లో స్వీపర్ గా ఉద్యోగం చేస్తోంది. అయితే ప్రతిరోజు మాదిరిగానే బుధవారం నాడు విధులకు హాజరైన అనిత పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు ఆమె చీర కొంగు అనుకోకుండా ఫ్యాక్టరీ ప్యాకింగ్ మెటీరియల్ సెట్టింగ్ బెల్ట్ మిషన్ లో చిక్కుకొని నలిగిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన అనిత ను ఫ్యాక్టరీ యాజమాన్యం చికిత్స నిమిత్తం వెంటనే స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనిత మృతి చెందినట్లు ఎస్సై సత్యకుమార్ వెల్లడించారు. అయితే తన భార్య అనిత మృతికి ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని అవ భర్త మహేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనిత మృతికి కారకులైన కమలా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ 2 యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యకుమార్ ప్రకటించారు.

## హెచ్ఎఫ్సివి ఫాండషన్ తృతీయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

- సంస్థ సేవలను కొనియాడిన ఏసిపి హన్మంత్ రావు
- ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా ఉంటాం
- హెచ్ ఎఫ్ సి వి ఫాండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్





కూకట్పల్లి ఫిబ్రవరి 19,(నగర నిజం ప్రతినిధి) : హెచ్ ఎఫ్ సి వి ఫాండషన్ సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయమని శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. బుధవారం నియోజకర్గం పరిధిలోని కేపీ హెచ్ బి బస్టాప్ సమీపంలో పి ఎన్ ఆర్ ఎంపైర్ లో జరిగిన హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ ఎఫ్ సి వి ఫాండషన్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... వివిధ రకాలుగా సైబర్ క్రైమ్ నేరాలకి గురయిన బాధితుల సమస్యలను పరిష్కరించడం, ఎందరో జీవితాలకు భరోసాని, ధైర్యాన్ని ఇవ్వడం హెచ్ ఎఫ్ సి వి ఫాండషన్ కి, స్థాపకుడు పులి అరవింద్ కుమార్ కె చెందిందిన్నారు. బాలానగర్ జోన్ ఏసిపి హన్మంత్ రావు మాట్లాడుతూ, మూడు సంవత్సరాలుగా సైబర్ క్రైమ్ బాధితులకు సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్ ఎఫ్ సి వి ఫాండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2022 ఫిబ్రవరి 19న ప్రారంభమయిన తమ సంస్థ మూడవ వార్షికోవత్సవం చేసుకోవడం ఆనందంగా ఉందని, సంస్థ ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలుస్తుందని, తమ సేవలు మునుముందు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరి గుట్ట సీఐ నర్సింహా, జీడిమెట్ల సీఐ మల్లేష్, ఎస్ ఐ లు శంకర్, రవి కిరణ్, అబ్దుల్, అడ్వకేట్ శ్వేత, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం, పాలక మండలి ఏర్పాటు చేయని అధికారులు



- బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ .

మెదక్ బ్యూరో/నగర నిజంఈరోజు రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల వన దుర్గ మాత దర్శనం చేసుకోవడం జరిగిందిఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ మాట్లాడుత్తు రాష్ట్రంలో రెండవ అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి పరచకపోవడం చాలా బాధాకరమని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు అసెంబ్లీ సాక్షిగా ఏడుపాయల కు 100 కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి మాటలకే పరిమితం కావడం జరిగింది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మాటలతో కాలయాపన చేయడం సిగ్గుచేటు ఏడుపాయల పుణ్యక్షేత్రానికి మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం చాలా సంతోషం కానీ ఏడుపాయల దేవస్థానానికి ఎలాంటి అభివృద్ధికి నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమైన విషయం ప్రభుత్వానికి ఆదాయం తీసుకురాని ప్రభుత్వ ఆధీనంలో లేని మెదక్ చర్చికి 29 కోట్లు ముఖ్యమంత్రి ఇవ్వడం జరిగింది కానీ ప్రభుత్వానికి ఆదాయం తీసుకొచ్చే దేవదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఏడుపాయల దేవస్థానాన్ని గాలికి వదిలేయడం జరిగింది ఏడుపాయల అమ్మవారి జాతర సమయంలో కూడా బంగారు నగలు అలంకరించకపోవడానికి గల అంతర్యం ఏమిటి బంగారు నగలు అమ్మవారివి ఎక్కడ ఉన్నాయి అని సూటిగా ప్రశ్నించడం జరుగుతుంది గతంలో ఉన్న దేవదాయ శాఖ ఈవో బంగారు నగలని ఇంటికి తీసుకెళ్లిన కేసు దర్యాప్తు ఎక్కడ వరకు వచ్చింది పాలకమండలి నియమించక పోవడానికి గల కారణం ఏమిటి,వచ్చే శివరాత్రి జాతరకి అమ్మవారి బంగారు ఆభరణాలతో అలంకరించాలని లేనియెడల బీజేవైఎం ఆధ్వర్యంలో ఈవో కార్యాలయన్ని ముట్టడిస్తాం అని హెచ్చరించాడం జరుగుతుంది భక్తులకి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్ పాండే , బిజెవైఎం రాష్ట్ర నాయకులు అర్వింద్ వాల్దాస్,లీగల్ సెల్ కన్వీనర్ సతీష్ , జగదీష్, అనిల్ శ్యామ్ బీజేవైఎం నాయకులు పాల్గొనటం జరిగింది...

# మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా శలాక రాజేశ్వరశర్మ

- ప్రతిపాదించి ఏక గ్రీవంగా తీర్మానించిన సర్వ సభ్య సమావేశం
- లాంఛనంగా మార్చి 18న ఎన్నికలు
- ధన్యవాదములు తెలిపిన శాలాక రాజేశ్వర శర్మ



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్, ఫిబ్రవరి, 19. మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా శలాక రాజేశ్వరశర్మ ను బుధవారం తూప్రాన్ పెద్ద చెరువు కట్ట పై ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించి, ఏక గ్రీవంగా తీర్మానించి ప్రతిపాదించారు. కాగా మార్చి 18న జిల్లా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో లాంఛనంగా ఎన్నికలు నిర్వహించి అధికారికంగా ప్రకటిస్తారని తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం మూడు డివిజన్ల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మార్చి 18న ఎలక్షన్స్ రాజేశ్వర శర్మను జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటిస్తామన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ కేంద్రంలో వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద బ్రాహ్మణ సంఘం మెదక్ నర్సాపూర్ తూప్రాన్ డివిజన్ల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బ్రాహ్మణ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు తూప్రాన్ కు చెందిన శలాక రాజేశ్వర శర్మను జిల్లా అధ్యక్షుడిగా ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. అన్ని మండల కేంద్రంలో బ్రాహ్మణ సంఘభవణ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సోమయాజుల రవీంద్ర శర్మ, ఉదయ్ కుమార్ శర్మ, శలాక రాజేశ్వరశర్మ ,మెదక్ డివిజన్ అధ్యక్షులు లింగమూర్తి శర్మ, ప్రధాన కార్యదర్శి వైద్య శ్రీనివాస్ శర్మ ,నర్సాపూర్ అధ్యక్షులు హరిప్రసాద్ శర్మ ,తూప్రాన్ రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు శలక ఆత్రేయశర్మ,రాధాకృష్ణ శర్మ , బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రానికి చేరుకున్న టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా

- టీచర్స్ ఎన్నికల విధులు నిర్వహించే నోడల్ అధికారులతో కలెక్టరేట్లో సమీక్ష,



మెదక్ బ్యూరో/నగర నిజం 18 ఫిబ్రవరి-2025ఎన్నికల విధులను నిజాయితీ నిష్పక్షపాతంగా నిర్వహించాలని టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా నోడల్ అధికారులు ఆదేశించారు.బుధవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల 27 న నిర్వహించే మెదక్, నిజామాబాద్ అదిలాబాద్ , కరీంనగర్ ఉపాధ్యాయ శాసన మండలిఎన్నికల పోలింగ్ నిర్వహణపై ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఎన్నికల విధులు నిర్వహించే వివిధ నోడల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా మాట్లాడుతూ నోడల్ అధికారులు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతిది రికార్డు నమోదు చేయాలని, సంబంధిత ఆర్డీవోలు తాసిల్దారులు పర్యవేక్షణ చాలా అవసరమని అన్నారు. 100% ఓటర్ స్లిప్పులను పంపిణీ జరగాలని, పోలింగ్ అధికారులు ర్యాండ్ మైజేషన్ పద్ధతిలో పోలింగ్ సిబ్బందికి కేటాయించాలన్నారు ఈవీఎంలు ఉండవు కాబట్టి బ్యాలెట్ పత్రాలు ద్వారా బ్యాలెట్ బాక్స్ లలో ఓటు వేయాలని తెలిపారు. నోటా ఉండదని అన్నారు. పోలింగ్ అధికారులుగా రెవిన్యూ అగ్రికల్చర్ పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఉంటారు కాబట్టి వీరికి పోలింగ్ నిర్వహణపై సమగ్ర శిక్షణ అవసరం అని తెలిపారు. ఓటు వేసే వారు విద్యావంతులు కాబట్టి ఏ చిన్న పొరపాటు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కి సకాలంలో చేరుకోవాలని ప్రతి ఒక్కరూ కూడా జిల్లా కలెక్టర్ గారి అరేంజ్ చేసిన వాహనాలలో మాత్రమే వెళ్లాలని ఎవరు కూడా సొంత వాహనాలను వినియోగించి రాదని చెప్పారు. పోలీస్ ఎస్కార్ట్ జోనల్ ఆఫీసర్స్థాయి వారితో మాత్రమే వెళ్లాలన్నారు.భారత ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డు ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ టీచర్స్ ఎన్నికల విధి విధానాలపై క్షుణ్ణంగా వివరించారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా ,ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు-21 ఉండగా ,1347 మంది ఓటర్లు, తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈనెల 11 వ తారీఖున పీవోస్, ఏపీవోస్ ట్రైనింగ్ నిర్వహించుకున్నామని, 21-02-2025 రోజునరెండో విడతగా పీవోస్ ఏపీవోస్ఓపిఓస్ ట్రైనింగ్ పూర్తి అయిందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్స్ విషయంలో 22మందినినియమించుకున్నామని తెలిపారు.మైక్రో అబ్జర్వర్కు శిక్షణ ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పటిష్ట భద్రత కల్పిస్తూఎన్నికల నిర్వహణకు సహకరిస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, సంబంధిత ఇతర నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేదిరే సికిందర్ రెడ్డి
- శివాజీ స్ఫూర్తితో విజయతీరాలపై అడుగులు వేయాలి
- భారతదేశపు గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ
- ఘనంగా ఆరుట్లలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 ( నగరనిజం ) : ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేధిరే సికిందర్ రెడ్డి అన్నారు. బుధవారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో హిందూ సేన ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ యొక్క జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేధిరే సికిందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సికిందర్ రెడ్డి మాట్లాడుతూ... 17 ఏళ్ల వయసులో శివాజీ మొట్టమొదటి సారిగా యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తొర్నా కోటను సొంతం చేసుకున్నారని అన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం కల వాడన్నారు. ఆయన అనుచరులకు, ప్రజలకు ఎంతో ఆదర్శంగా నిలిచారన్నారు. భారతదేశాన్ని ఎందరో రాజులు ఏలినప్పటికి మంచి లక్షణాలే శివాజీని గొప్ప రాజుగా చేశాయన్నారు. బాల్యం నుండి యుద్ధ విద్యలు నేర్చుకొని పశ్చిమ భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి చత్రపతి బిరుదు పొందాడని అన్నారు. యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలన విధానంలో కూడా శివాజీ రాజులలో అగ్రగణ్యుడు అని అన్నారు. హిందువులను కాపాడిన ఘనత శివాజీదేనని అన్నారు. సద్గుణ సంపన్నుడుగా పేరొందిన మహరాజులల్లో శివాజీ ఒకరని, యువత ఆయన అడుగుజాడల్లో నడిచి దేశం కోసం పాటుపడాలన్నారు. ప్రతి పౌరుడు ముందుగా దేశభద్రతకు పాటుపడుతూ, దేశ హితం కోసం ముందుకెళ్లాలని సూచించారు. యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజ ఉద్ధరణ కోసం పాటుపడుతూ, సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని విజయతీరాల వైపు అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్, రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, నరేందర్ రెడ్డి, మహేష్, చారి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందువుగా జీవించు, హిందువుగా మరణించు హిందువు అయినందుకు గర్వించు: డా. వై. రాజ్ కుమార్



చంద్రాయన గుట్ట /నగర నిజం : మరాఠీ మంచ్ ఆధ్వర్యంలో బండ్లగూడలోని పటేల్ నగర్ కమాన్ వద్ద శివాజీ మహారాజ్ 395వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయని బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా. వై. రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుగా జీవించు, హిందువుగా మరణించు,హిందువు అయినందుకు గర్వించు అన్నారు. హిందూ సామ్రాట్, మరాఠా మహారాజ్ శ్రీ చత్రపతి శివాజీ జయంతిని జరుపుకోవడం గర్వకారణం అన్నారు. నేటి యువత శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకుడు లక్ష్మణ్ యాదవ్, రమేష్ ముదిరాజ్, రామ్ కంబ్లీ, దీపక్, ప్రహ్లాద, అర్జున్, అనిల్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పాల బిల్లులు వెంటనే చెల్లించాలి

- కురుమిద్ద మదర్ డైరీ చైర్మన్ మహేందర్ రెడ్డి
- పెండింగ్ బిల్లులు చెల్లించాలని రైతుల ఆందోళన
- కురుమిద్దలో పాలు పారబోసి పాడి రైతుల నిరసన



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 ( నగరనిజం ) : మదర్ డైరీ సంస్థ సకాలంలో పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ పాడి రైతులు నిరసనతో ఆందోళన చేపట్టారు. బుదవారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్దలో పాడి రైతులు తమపాలను నేలపై పారబోసి నిరసన తెలిపారు. అనంతరం గ్రామంలో ఉన్న మదర్ డైరీ సొసైటీ కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. పలువురు రైతులు, మదర్ డైరీ సొసైటీ పాలకవర్గం సభ్యులు, తదితరులు నిరసనలో పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా గ్రామ మదర్ డైరీ సొసైటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వరంగ సంస్థ మదర్ డెయిరీని నమ్ముకొని గత 25 సంవత్సరాల నుండి పాలుపోస్తున్నా, బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దాదాపు నాలబై లక్షలకు పైగా బిల్లులు రావాలని తెలిపారు. సంబంధించిన బిల్లులు పెండింగులో ఉండటంతో పశు పోషణ భారమైందని, రోజు వారి ఖర్చులు, భోజనం, పిల్లల ఫీజులకు అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి రైతులకు బిల్లులు ఇవ్వలేని దుస్థితిలో మదర్ డైరీ ఉండటం బాధాకరంగా ఉందని అన్నారు. బిల్లులు చెల్లించపోతే మదర్ డైరీ సంస్థ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సందర్భంగా హెచ్చరించారు. సంస్థ వారు బయట నుండి ట్యాంకర్ల ద్వారా పాలను కొనుగోలు చేసి వారికి వెంటనే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. మదర్ డైరీని ప్రభుత్వ సంస్థ అయిన విజయ్ డైరీలో విలీనం చేసి ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన మదర్ డైరీ సొసైటీ డైరెక్టర్లు, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహరాజ్ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

- బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 ( నగరనిజం ) : శివాజీ మహారాజ్ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ గ్రామంలో మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ అధ్యక్షతన నిర్వహించిన బహుజన చక్రవర్తి, యుద్ధ వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్ ఛత్రపతి శివాజీ యొక్క చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని బహుజనులు అందరు పండగగా నిర్వహించాలని కోరారు. చత్రపతి శివాజీ మహారాజ్ బహుజనుల ప్రతినిధి అని కొనియాడారు. ఆయన కలలు కన్నా బహుజన రాజ్యం కోసం బహుజన యువత ఆయన పోరాట స్ఫూర్తితో యుద్ధం చేయవలసిన ఆవశక్యత ఎంతైనా ఉందని తెలిపారు, శూద్రుడైన ( బీసీ ) అక్కసుతో ఆయనను పట్టాభిషేక సభలో మనువాద పీష్వా బ్రాహ్మణులు ఎడమ కాలి బొటనవేలుతో వీర తిలకం దిద్ది అవమానించారని, ఆ పీష్వా బ్రాహ్మణుల వారసులే నేటి కాంగ్రెస్, బీజేపీ పార్టీలని దుయ్యబట్టారు. మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, చత్రపతి శివాజీ మహారాజ్ లకు జరిగినా అన్యాయాన్ని బహుజన యువతకు పేద ప్రజలందరికీ తెలియజేయడానికి చత్రపతి శివాజీ పోరాట స్ఫూర్తికి అనుగుణంగా పోరాటం చేసి చత్రపతి శివాజీ మహారాజ్ మార్గంలో ప్రయాణించి ఆయన పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువత అంతా ఏకం కావాలన్నారు. శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజవర్గ ఉపాధ్యక్షులు గుండె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మచ్చ మహేందర్, కార్యదర్శి కొండ్రు రఘుపతి, తుర్కయంజల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు లపంగి రాజు, జనరల్ సెక్రటరీ మల్లెల రఘు, కోహెడ సెక్టార్ అధ్యక్షులు శీలం అంగద్ కుమార్, సీనియర్ నాయకులు యడవల్లి శ్యామ్, భూతం రమణ, రాఘవేంద్రచారి, నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


# ఆడబిడ్డల వివాహాలకు అండగా ఉంటాం

- బండలేమూర్ మాజీ సర్పంచ్ మంగా శ్రీనివాస్
- ఆంగోత్ పూజ వివాహానికి రూ.10 వేల ఆర్థిక సాయం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 ( నగరనిజం ) : ఆడబిడ్డల వివాహాలకు అండగా ఉంటామని బండలేమూర్ మాజీ సర్పంచ్ మంగా శ్రీనివాస్ అన్నారు. మంచాల మండల పరిధిలోని బండలేమూర్ గ్రామానికి చెందిన ఆంగోత్ సంతోష - శ్రీను దంపతుల కుమార్తె పూజ వివాహానికి మాజీ సర్పంచ్ మంగా శ్రీనివాస్ రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో ఆడబిడ్డల వివాహాలకు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతోనే తమకు తోచిన సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ ధ్యేయమన్నారు. సంపాదనలో సగభాగం పేదవారికే ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. పేదవారిని ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. పదవి ఉన్నా లేకున్నా అనునిత్యం ప్రజలకు తమ సేవలను అందిస్తానని పేర్కొన్నారు. తమకు పదవులు ముఖ్యం కాదని, ప్రజా సేవ, ప్రజా సంక్షేమమే ముఖ్యమని అన్నారు. పేద కుటుంబాలను ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని చెప్పారు. అనంతరం ఆంగోత్ సంతోష - శ్రీను దంపతులు మాజీ సర్పంచ్ మంగా శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐలయ్య, మాజీ ఉప సర్పంచ్ కిషన్ నాయక్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ సంఘం అభివృద్ధి పట్ల ప్రశంసలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 ( నగరనిజం ) : తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం అభివృద్ధి పట్ల హిమాచల్ ప్రదేశ్ అపెక్స్ బ్యాంక్ అధ్యక్షులు, డైరెక్టర్లు, సీనియర్ సిబ్బంది ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు బుధవారం సహకార సంఘాన్ని సందర్శించి, సంఘం సభ్యులకు అందించే సేవలు, సంఘం అభివృద్ధి కొరకు చేపడుతున్న చర్యలు, తదితర విషయాలను సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంఘం పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్, కొహెడ సంఘం గోదాములు పరిశీలించారు. సంఘ అభివృద్ధిని చూసి సంఘం అధ్యక్షులు కొత్తకుర్మ సత్తయ్యకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ సిటీఐ గౌతమ్, ఏజీఎం శైలజ, డిసిసిబి, హిమాచల్ ప్రదేశ్ డెలిగేట్స్ జీబీ శర్మ, శక్తి చందు ఠాగూర్, ప్రేమ్ కంషల్, సంఘం సీఈఓ వై.రాందాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగుట్ట డివిజన్ బుద్ధ నగర్ లో బస్తీ సమస్యలు, నీటి సమస్యలు పట్టించుకోని స్థానిక కార్పొరేటర్..

- సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు..
- బస్తీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్న అడ్డగుట్ట ఇంచార్జ్ ఆదం భరత్ కుమార్..





నగర నిజం, సికింద్రాబాద్:సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్ బుద్ధ నగర్ లో సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు, అడ్డగుట్ట డివిజన్ ఇంచార్జ్ ఆదం భరత్ కుమార్ బస్తీ పర్యటన చేపట్టి,బస్తీ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్ బస్తీ సమస్యలు, నీటి సమస్యలు, బోర్లు, డ్రైనేజీ సమస్యలు పట్టించుకోవడంలేదని బస్తీ వాసులు తమ దృష్టికి తీసుకువచ్చారు అన్నారు. వెంటనే స్పందించి బస్తీలో పర్యటించి బస్తీ సమస్యలు అడిగి తెలుసుకున్నామన్నారు. ఈ యొక్క సమస్యలను సంబంధిత అధికారులకు చేరవేసి త్వరగా పరిష్కారం చేస్తాము అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నాగోల్ సిపిఐ కార్యాలయంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నాగోల్ /నగర నిజం: మత సామరస్యాన్ని పెంపొందించిన బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీఛత్రపతి స్ఫూర్తితో అంతరాలు లేని సమాజంకై కృషి చేయాలి లౌకిక ప్రజాసామ్యానికి గీటురాయి శివాజీ, మత సామరస్యాన్ని నెలకొల్పిన చత్రపతి శివాజీ మహారాజ్ ని స్మరించుకొని ఆయన ఆశయాలు, లక్ష్యాల కోసమే పోరాడుతామని సామిడి, శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎ.ఐ.టి.యు.సి ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్ ఆధ్వర్యంలో నాగోల్ లోని ఎస్. ఎ డాంగేభవన్ లో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజ 395, జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి సిపిఐ సరురూనగర్ మండల కార్యదర్శి బాతరాజు నర్సింహ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలో 16వ శతాబ్దంలో ఉన్న వైదిక, బ్రాహ్మణీయ ఆధిపత్య కులాలు మాత్రమే రాజ్యాన్ని పరిపాలించాలి, శూద్రులు రాజ్యానికి పరిపాలించడానికి వీలు లేదు అనే సంస్కృతిని ధిక్కరిస్తూ పిష్వాలా వ్యతిరేకంగా మహారాష్ట్రలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన శూద్ర కులాల, కార్మిక వర్గం ప్రజల ప్రతినిధి చత్రపతి శివాజీ అని వారు అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించక ముందు సిద్ధించిన తర్వాత కొంతమంది బ్రాహ్మణీయ భావజాలం కలిగిన రాజకీయ నాయకులు, పార్టీలు శివాజీని హిందూ ధర్మాన్ని, మతాన్ని ముస్లిం రాజుల నుంచి కాపాడిన వ్యక్తిగా ముస్లిం వ్యతిరేకిగా చరిత్రను వక్రీకరించారని ఆయన తెలిపారు. చత్రపతి సైన్యంలో అన్ని మతాలకు అన్ని కులాలకు సమానమైన ప్రాధాన్యం ఇచ్చేవారని దానిని అందరూ గుర్తించాలని అన్నారు. అదేవిధంగా శివాజీ తన రాజ్యంలో రైతుల సంక్షేమం కోసం కార్మికుల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు, సంక్షేమ విధానాలను తీసుకువచ్చి దున్నేవాడిదే భూమి అని భూమిని పంచిన చరిత్ర ఆయనకు ఉందని తెలిపారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత శివాజీని కొన్ని రాజకీయ పార్టీలు ప్రధానంగా బిజెపి ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ మత సంస్థలు ప్రజల ఓట్లు కొల్లగొట్టడానికి తప్పుడు సూత్రీకరణలు చేస్తున్నారని దానిని ప్రజలు గమనించాలన్నారు. జ్యోతిరావు పూలే,డాక్టర్ అంబేద్కర్, గోవింద్ పన్సారే లాంటి మహనీయులు శివాజీ వాస్తవ చరిత్రను తీసుకువచ్చే ప్రయత్నం చేశారని చత్రపతి శివాజీ లక్ష్యాలు, శూద్ర కులాలకు రాజ్యాధికారం, రైతుల, కార్మికుల సంక్షేమం కోసమే ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మన్సురాబాద్ డివిజన్ కార్యదర్శి కందుల సుధాకర్, గిరిజన సమాఖ్య నియోజకవర్గ కార్యనిర్వాహణ అధ్యక్షులు శంకర్ నాయక్, అనిత,శోభ, పార్వతమ్మ, లింగస్వామి, యాదిగిరిరెడ్డి, హేమలత, మంజు పాల్గొన్నారు.

## కుంట్లూరు రోడ్డులో ఘనంగా నివేదిత ఎంటర్ప్రైజెస్

# తాటి బెల్లం హొటల్ ప్రారంభోత్సవం






అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 19 (నగరనిజం): హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ఎదురుగా బుధవారం నివేదిత ఎంటర్ప్రైజెస్ తిరునల్ వెల్లి తాటి బెల్లంకాఫీ టీ హొటల్ ను హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామా ప్రభాకర్ రెడ్డి,అమరాన్ బ్యాటరీస్ సంస్థ నిర్వాహకులు దీపక్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి నివేదిత ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు అరూరు వెంకటేష్, దొమ్మాటి అనిల్ కుమార్, పగిళ్ళ మహేష్ లతో కలసి ఘనంగా ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ వెంకటేష్ అనిల్ మహేష్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.నేటి యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిని కల్పించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ వద్దఅన్ని వాహనాలకు నాణ్యతతో కూడిన అమరాన్ బ్యాటరీస్ఇన్వెర్టర్స్ తక్కువ ధరలు అందుబాటులో ఉంటాయని,తిరునెలవేలి ప్రత్యేకత అయిన తాటి బెల్లం టీ, కాఫీ లభిస్తుందని, ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు.తాటి బెల్లంతో చేసిన టీ, కాఫీ ఆరోగ్యానికి చాలా మంచివిగాపేరు పొందాయని ఇవి సాధారణ చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగాఉపయోగపడతాయన్నారు.ఆరోగ్యకరమైన మిఠాస తాటి బెల్లం సహజమైన చక్కెరయిన సుక్రోస్, గ్లూకోజ్, ఫ్రుక్టోస్ ను కలిగి ఉంటుంది, ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది.జీర్ణ వ్యవస్థకు మేలు తాటి బెల్లం జీర్ణక్రియను మెరుగుపరిచే గుణాలు కలిగి ఉంది. అజీర్ణ సమస్యలతో బాధపడే వారికి ఇది ఉపశమనం కలిగిస్తుందనిఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దొమ్మాటి సునీత గోపాల్ బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, శుభోదయ కాలనీ అధ్యక్షుడు ఇట్టగోని నరసింహ,మాజీ అధ్యక్షుడు సారా.శ్రీనివాస్ గౌడ్,పుట్ట శ్రీరాములు,గడ్డం సత్యనారాయణ,ఈసం శంకర్,నరేష్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.





## భారత వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్

# ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### మొఘలుల బారి నుండి భారతదేశాన్ని రక్షించడంలో బహుజన చక్రవర్తి శివాజీ పాత్ర ఎనలేనిది





మొయినాబాద్ ఫిబ్రవరి 19( నగర నిజం) : మరాఠా సామ్రాజ్య వీరుడు బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి సందర్భంగా చిలుకూరు బాలాజీ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు గ్రామస్తులు మంచిరేవుల శ్రీరాములు ముదిరాజ్ ,సుధాకర్ రెడ్డి ,సహదేవ్ గౌడ్, జొన్నాడ సత్యనారాయణ ముదిరాజ్, దర్గా నరేందర్ , మాట్లాడుతూ మొఘలుల బారి నుంచి మరాఠా సామ్రాజ్యాన్ని కాపాడటంలో శివాజీ మహరాజ్ విజయాన్ని సాధించారు. ఔరంగజేబ్ ను ముప్పు తిప్పలు పెట్టి.. తన చివరి శ్వాసవరకూ మొఘల్ సైన్యాలను తరిమికొట్టారు.ఆయన ధైర్యసాహసాలకు చిరునామాగా నిలిచారు. ఒక చిన్న లక్ష్యం దిశగా వేసే ప్రతి అడుగు.. ఆ తరువాత పెద్ద లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుంది. దీని అర్థం పెద్ద లక్ష్యాలను సాధించే ముందు చిన్న లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నించాలిలని ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను యువత ఆదర్శంగా తీసుకోని ఆయన అడుగు జాడల్లో నడవాలని వారు అన్నారు మొఘల్ సామ్రాజ్యా పతనాన్ని శాసించిన మరాఠా యోధుడు, హింధూ సామ్రాజ్యం నిర్మించిన భారత మాత వీరపుత్రుడు, పౌరుషానికి ప్రేరణ, సాహసానికి స్ఫూర్తిగా నిలిచే యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ భారత వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహరాజ్ అని వారు అన్నారు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో గ్రామస్తులు యువత పెద్ద ఎత్తున పాల్గొని పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత వీరత్వానికి ప్రతీక భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు, మొఘల్ సామ్రాజ్య పతకాన్ని శాసించి మరాఠా సామ్రాజ్యపు వెలుగుల్ని విస్తరింపచేసిన యోధుడని కోనియాడారు. యువతరానికి ఎప్పటికీ పౌరుషాగ్నిని రగలించే దిక్సుచి ఛత్రపతి శివాజీ మహారాజని అన్నారు

# ఫణిగిరి కాలనీ అధ్యక్షులు అజయ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలు



నగర నిజం /: చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు అజయ్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వారి జీవితం నేటి యువతరానికి తరగని స్ఫూర్తి వీరుడు వేసిన ప్రతి అడుగు సమాజ ఔన్నత్యానికె అనేది సత్యం వెన్ను చూపని ఆయన పోరాటంలో నవతరానికి ఆదర్శం వారి త్యాగాలు నీటి సమాజానికి సదా ఆచరణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ శివ ప్రకాష్ విజయ్, రవి యాదవ్, కళ్యాణ్, ప్రవీణ్, లక్కీ, రాకేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో మరాఠా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు





కొత్తపేట/నగరనిజం: చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కొత్తపేట డివిజన్‌లోని మోహన్ నగర్ ప్రాంతంలో మరాఠా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది.అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఛత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా యోధుడనీ హిందూ ధర్మ సంస్థాపక పరిరక్షకుడనీ తెలియజేశారు, 390కి పైగా యుద్ధాలు చేసి ఎ ఒక్క యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరుగని మరాఠా యోధుడని కొనియాడారు, శివాజీ మహారాజ్ జీవితం మనం అందరం ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు, అందరికీ శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో మరాఠా యూత్ అసోసియేషన్ కొత్తపేట డివిజన్ అధ్యక్షులు, ఎల్బీనగర్ మీడియా సెల్ కన్వీనర్ సంగ్రాము మాట్లాడుతూ, చత్రపతి శివాజీ జీవిత గాథ ప్రతి యువకుడికి స్ఫూర్తిదాయకమని, ఆయన ధైర్యసాహసాలు, పరిపాలనా తీరు మన అందరికీ మార్గదర్శకమని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచి రాజేష్, జంగారెడ్డి, సుందర్ నారాయణ,కాటా విజయ, నిరంకి రవి, ఉపేందర్ సింగ్ టాగూర్, తోట మహేందర్ యాదవ్,రాకేష్ యాదవ్, కే. ప్రవీణ్, భరత్, రాజు, సాయి, బిరాదర్, సత్యనారాయణ, బి. బలరాం, రాకేష్ ,కొత్త తిరుమల, వెంకట్ రెడ్డి, ప్రదీప్ కుమార్, యాదయ్య, సంగీత, పింకీ, శివ నేత, నరసింహ, మదు, చందు తదితరులు పాల్గొన్నారు.






# టీకేఎస్ మెగా స్పోర్ట్స్ 2024-2025 క్రీడాస్ఫూర్తికి అద్భుత వేదిక






**హైదరాబాద్ / నగరనిజం :** క్రీడాభిమానులు ఎంతగానో ఎదురుచూసిన టీకేఎస్ మెగా స్పోర్ట్స్ 2024-2025 పోటీలు ఘనంగా ముగిశాయి. డిసెంబర్ 20, 2024, నుండి ఫిబ్రవరి 14, 2025, వరకు ఎనిమిది వారాలపాటు ఈవెంట్ జరగగా, ఇందులో వివిధ క్రీడా పోటీలు ఆసక్తికరంగా సాగాయి. క్రీడాస్ఫూర్తిని, జట్టు శక్తిని, సామాజిక సమైక్యతను ప్రోత్సహించడంలో ఈ కార్యక్రమం ప్రధాన పాత్ర పోషించింది.

**వైవిధ్యమైన క్రీడలు - ప్రతిభకు వేదిక**

ఈ మెగా ఈవెంట్‌లో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, మహిళల కోసం బాక్స్ క్రికెట్, చెస్ వంటి క్రీడలు నిర్వహించబడ్డాయి. చిన్నారుల కోసం ప్రత్యేకంగా చెస్, బ్యాడ్మింటన్ పోటీలు ఏర్పాటు చేయడం ద్వారా చిన్న వయస్సు నుండే వారి ప్రతిభను వెలికితీయడానికి సహాయపడింది. ఎనిమిది వారాల పాటు జరిగిన పోటీల్లో ఆటగాళ్లు అసాధారణమైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

**ప్రసిద్ధ అతిథి హాజరు - వేడుకకు మరింత ప్రతిష్ట**

ఈ మెగా ఈవెంట్ ఫిబ్రవరి 14, 2025న బౌల్డర్ సల్మియా వద్ద జరిగిన ముగింపు కార్యక్రమంతో ఘనంగా ముగిసింది. ప్రముఖ భారత క్రికెటర్, బీసీసీఐ మాజీ సెలెక్టర్ ఎమ్మెస్ కే ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ఈ వేడుకను మరింత ప్రతిష్టాత్మకంగా మార్చారు. ఆయన హాజరుతో క్రీడాభిమానులు మరింత ఉత్సాహంతో పాల్గొన్నారు.

**ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం -ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రేరణ**

కేవలం క్రీడా పోటీలు మాత్రమే కాకుండా, ముగింపు రోజున పురుషులు, మహిళలు, చిన్నారుల కోసం యోగా మరియు ఫిట్‌నెస్ చాలెంజ్‌లు కూడా నిర్వహించబడ్డాయి. ఆరోగ్యాన్ని, ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించేందుకు వీటిని ప్రత్యేకంగా ప్రణాళికాబద్ధంగా రూపొందించారు. ప్రజలు దీనికి విశేషంగా స్పందించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో ఈ విభాగం కీలక పాత్ర పోషించింది.

**అద్భుత సమిష్టి కృషి - విజయవంతమైన నిర్వహణ**

ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు టీకేఎస్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు అంకితభావంతో పనిచేశారు. అన్ని కార్యక్రమాలు సమర్థవంతంగా జరగడంతో ప్రతి ఆటగాడికి పోటీ వాతావరణాన్ని అనుభవించేందుకు అవకాశం లభించింది. ప్రేక్షకుల ప్రోత్సాహం ఈ ఈవెంట్ విజయానికి ముఖ్య కారణంగా నిలిచింది. వారి సహకారం భవిష్యత్తులో ఇంకా పెద్ద స్థాయిలో ఈవెంట్‌లను నిర్వహించేందుకు ప్రేరణగా మారింది.

**కుటుంబసభ్యుల మద్దతుతో ఉత్సాహభరిత వాతావరణం**

క్రీడా పోటీలు మాత్రమే కాకుండా, కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి ఆనందించేందుకు, అద్భుతమైన క్షణాలను పంచుకునేందుకు ఈ ఈవెంట్ ఒక సామూహిక వేడుకగా నిలిచింది. అన్ని వయస్సుల వారికి ఉత్సాహం కలిగించేలా సదుపాయాలు, తగిన రిఫ్రెష్‌మెంట్లు అందుబాటులో ఉంచడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**భవిష్యత్తుకు ప్రేరణ**

టీకేఎస్ మెగా స్పోర్ట్స్ 2024-2025 క్రీడాభిమానులకు, క్రీడాకారులకు గొప్ప అనుభూతిని అందించింది. క్రీడాపట్ల ప్రేమను పెంపొందించడంతో పాటు, సమిష్టి కృషి, క్రీడా పోటీలు, ఫిట్‌నెస్ కార్యకలాపాల ద్వారా అపూర్వమైన గుర్తింపు సాధించింది. భవిష్యత్తులో ఇంకా పెద్ద స్థాయిలో ఇలాంటి ఈవెంట్‌లను నిర్వహించేందుకు మార్గాన్ని సుగమం చేసింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని పాల్గొనేవారికి, ప్రేక్షకులకు, స్వచ్ఛంద సేవకులకు, స్పాన్సర్లకు టీకేఎస్ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

# అమ్మాపూర్ గ్రామంలో ఎల్లమ్మ, మైసమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన లో జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డితో పాటు జ్యోతి భీమ్ భరత్

మొయినాబాద్, 19 (నగర నిజం):మొయినాబాద్ మండలం అమ్మాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ రక్త మైసమ్మ శ్రీ ఎల్లమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి మరియు రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ అనంతరం జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుత ఈ నూతనంగా నిర్మించిన దేవాయలంలో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ గ్రామ ఆడబిడ్డలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆడబిడ్డలు బోనాల కార్యక్రమం చాలా అంగరంగ వైభవంగా నిర్వహించారు అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు అని అన్నారు. అమ్మవారి చల్లని చూపు ప్రజల అందరిపై తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ఎల్లమ్మ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం పట్ల చాలా సంతోషంగా ఉందని అన్నారు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. తెలంగాణ సంస్కృతీసంప్రదా యాలకు ప్రతీక అయిన వన దేవతల పండుగల విశిష్టతను భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీ లు , ప్రజా ప్రతినిధులు మాజీ చైర్మన్లు మహిళా నాయకురాళ్ళు మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్‌లో ఘనంగా శోభాయాత్ర



బి.యన్.రెడ్డి నగర్, ఫిబ్రవరి 19: ఆత్మవిశ్వాసం బలాన్ని అందిస్తుంది, శక్తి జ్ఞానాన్ని ఇస్తుంది.జ్ఞానం స్థిరత్వాన్ని అందించగా, స్థిరత్వం విజయానికి దారితీస్తుంది" అని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒకప్పుడు చెప్పిన మాటలతో హస్తినాపురం సిగ్నల్ నుండి బి.యన్.రెడ్డి నగర్ యన్‌జిఓ కాలనీ గవర్నమెంట్ హాస్పిటల్ చౌరస్తా వరకు శ్రీ ఛత్రపతి శివాజీ క్రాంతి సాంగ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్‌ఎంసి కార్పొరేటర్ మొద్దులచ్చి రెడ్డి, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, భారత దేశం గర్వించదగిన ధీరుడు, వీరత్వానికి ప్రతీక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ప్రతి యువకుడు ఆయన చరిత్రను తెలుసుకొని ఆయన మార్గంలో నడవాలని సూచించారు. దేశం కోసం, ధర్మం కోసం శివాజీ చేసిన త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు.అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుండే రామాయణం, మహాభారతం మరియు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రలను తెలియజేయాలని సూచించారు. ఈ విధంగా దేశభక్తి, ధర్మం, స్త్రీల పట్ల గౌరవం పెరుగుతాయని తెలిపారు.ఈ శోభాయాత్ర కార్యక్రమంలో నీళ్ల అంజన్ కుమార్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, శ్రీ ఛత్రపతి శివాజీ క్రాంతి సాంగ్ సభ్యులు చిన్న యాదవ్, వినీల్, భార్గవ్, పార్టీ బి.యన్.రెడ్డి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీధర్ రావు, కాంతారావు, రవిశంకర్, రాజేష్, గోపి, విజయ్, ఉమాశంకర్, శ్రీనివాసరెడ్డి, కిషోర్ కుమార్, దుర్గాప్రసాద్, తులసి, యోచన్ రెడ్డి మరియు అనేకమంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని శివాజీ చరిత్రను స్మరించుకున్నారు.

# ఇంటింటికి కృష్ణ నీళ్లు ఇవ్వడమే మా లక్ష్యం: సబితా ఇంద్రారెడ్డి



బడంగ్పేట్ ఫిబ్రవరి 19 (నగరనిజం)మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4 వ డివిజన్అల్మాస్ గూడ విశాఖ నగర్ కాలనీ లో, మాజీ కార్పొరేటర్ సమ్ రెడ్డి స్వప్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో విశాఖ నగర్ కాల కాలనీ ఫేస్ 1లో కాలనీ వారి సౌకర్యార్థంవాటర్ సరఫరా లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కాలనీలోని ఇల్లు కట్టుకొని ప్రజలు బోరుబావి నీళ్లతో ఆధారపడి ఇబ్బందులకు గురయ్యారని వారు ఆవేదన చెందారు. నీటి సమస్యను అర్థం చేసుకున్న నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. దాని లో భాగంగా కొన్ని కాలనీలు ఇంకా నీటి కనెక్షన్ కు నోచుకోలేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఆ కాలనీలకు కూడా కృష్ణ వాటర్ అందించామని ఆమె తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న బడంగ్పేట్ మీర్పేట ప్రాంతాలలో కాలనీలో ప్రజలందరికీ ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చి కృష్ణ నీళ్లు ఇవ్వడమే మా ముఖ్య లక్ష్యం అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి,మాజీ కార్పొరేటర్స్ ఏనుగు రాంరెడ్డి, బొయపల్లి శేఖర్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, పెద్దబాయి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల కృష్ణ,కాలనీ అధ్యక్షులు రామిడి సుభాష్ రెడ్డి, రామిడి తుఫాన్ రెడ్డి, మహేందర్, నాయకులు, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# మతం మారిస్తే అమ్మని మార్చినట్టే బిజెపి అధ్యక్షుడు రామిడి వీర కర్ణలిరెడ్డి



బడంగ్పేట్ ఫిబ్రవరి 19 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రామిడి వీర కర్ణ రెడ్డి మాట్లాడుతూ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు 2017 నుంచి నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. శివాజీ యూత్ అసోసియేషన్ వాళ్లు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో 2020లో విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా ప్రతి సంవత్సరం జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. చత్రపతి శివాజీ తల్లి కోరిక మేరకు హిందువులను ఒక్కడిగా చేసి పుడితే హిందువుగా పుట్టాలి అనే నినాదంతో ముందుకెళ్లారు. వారిచ్చిన ధైర్యంతోనే భారతదేశ నలుమూల హిందువులు స్వేచ్ఛగా ఉన్నారని మతం మారిస్తే అమ్మను మార్చినట్టేనని ఆయన తెలిపారు. హిందువులంతా ఒక్కతాటిపై ఉండి భారతదేశం అంటే హిందువుగానే ఉండాలని చాటిచెప్పిన చత్రపతి శివాజీ స్ఫూర్తిని కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు మాజీ కార్పొరేటర్స్ ఒంగేటి ప్రభాకర్ రెడ్డి, ఏనుగు రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, నవ విద్యాలయ పాఠశాల బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన చికిత్స అందివ్వడమే మా సంజీవిని హాస్పిటల్ లక్ష్యం






బడంగ్పేట్ ఫిబ్రవరి 19 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 31 వ డివిజన్ సాయి బాలాజీ టౌన షిప్ లో సంజీవిని హాస్పిటల్ ను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఫ్లోర్ లీడర్ పొంగేటి ప్రభాకర్ రెడ్డి లతో కలసి ప్రారంభించారు. సాయి సంజీవిని హాస్పిటల్ డాక్టర్స్ ప్రదీప్ రెడ్డి, మౌనిక రెడ్డి లు మాట్లాడుతూ ఎన్నో ఎన్నోచోట్ల డాక్టర్ గా పనిచేసిన సంతోషంగా లేదని అందుకే సొంతంగా క్లినిక్ పెట్టుకొని పేద మధ్యతరగతి ప్రజలకు అవసరమైన మేరకే చికిత్స చేసి మెరుగైన వైద్యం అందించాలని మా సంకల్పం అని ఆయన తెలిపారు. కొంతమంది హాస్పిటల్స్ పెట్టి పేషంట్ల దగ్గర డబ్బులు వసూలు చేస్తారని ఆయన ఆవేదన చెందారు. వైద్యుడు అంటే దేవుడితో సమానం హాస్పిటల్ కి వచ్చే పేషంట్ కి అవసరం మేరకే చికిత్స అందిస్తామని ఆయన తెలిపారు. మా హాస్పిటల్ కి వచ్చే పేషెంట్లు మా ట్రీట్మెంట్ చూసి నలుగురికి చెప్పే విధంగా మెరుగైన చికిత్స అందిస్తామని వారు తెలిపారు.

# మలబార్ గోల్డ్ డైమండ్స్ బాలికల విద్యకు

## అంకితభావం - 834 విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణీ









సికింద్రాబాద్, 19 ఫిబ్రవరి 2025 (నగరనిజం) : మహిళా సాధికారతను ప్రోత్సహిస్తూ, ప్రముఖ భారతీయ బంగారు ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ డైమండ్స్ 834 మంది బాలికలకు



స్కాలర్‌షిప్స్ ప్రకటించింది. ఈ కార్యక్రమం ఏ ఎస్ రావు నగర్, దిల్సుఖ్‌నగర్, కొంపల్లి మరియు హబ్సిగూడ షోరూముల ద్వారా నిర్వహించబడింది.సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్పల్లిలోని పద్మశాలి కల్యాణ మండపంలో జరిగిన ఈ వేడుకలో బాలికలకు విద్యా స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణన్ శ్రీ గణేష్ (శాసనసభ్యులు, కంటోన్మెంట్ సికింద్రాబాద్), పజురి పావని రెడ్డి (మాజీ కార్పొరేటర్, ఏ ఎస్ రావు నగర్), శ్రీ సిరాజ్ పికె (రిటైల్ హెడ్, మలబార్ గోల్డ్ డైమండ్స్), శ్రీ శారీజ్ (జోనల్ హెడ్), ఇతర షోరూమ్ హెడ్‌లు, మేనేజ్‌మెంట్ టీమ్ సభ్యులు, విద్యార్థులు, మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

**విద్యకు మలబార్ గ్రూప్ మద్దతు:**

2024-25 విద్యా సంవత్సరానికి దేశవ్యాప్తంగా 21,000 బాలికలకు 16 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్స్.తెలంగాణలో 3,900 విద్యార్థినులకు 3.14 కోట్లు కేటాయింపు.834 మంది విద్యార్థులకు 64.22 లక్షల విలువైన స్కాలర్‌షిప్స్ పంపిణీ.మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ, "విద్య ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన సాధనం. సమాజంలోని యువతులకు విద్యను అందించడం ద్వారా వారి జీవితాలను మెరుగుపరిచే లక్ష్యంతో మేము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము," అని పేర్కొన్నారు.

**సమాజ సేవలో మలబార్ గ్రూప్:**

2007లో ప్రారంభించిన 'మలబార్ నేషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్' ద్వారా 95,000 మంది బాలికలకు 760 కోట్లు.తెలంగాణలో 22,400 విద్యార్థినులకు రూ.13.74 కోట్ల ఆర్థిక సహాయం.'హంగర్-ఫ్రీ వరల్డ్' ప్రాజెక్ట్ ద్వారా 17 రాష్ట్రాల్లో 81 నగరాల్లో రోజుకు 60,000 ఆహార ప్యాకెట్ల పంపిణీ.జాంబియాలోని పాఠశాల విద్యార్థులకు ప్రతి రోజూ 10,000 ఆహార ప్యాకెట్ల అందింపు.భవిష్యత్తులో 200 కేంద్రాల నుండి ప్రతి రోజూ 100,000 మందికి ఆహార పంపిణీ లక్ష్యం.'గ్రాండ్ హోమ్ ప్రాజెక్ట్' ద్వారా నిరుపేద మహిళలకు ఉచిత వసతి, సంరక్షణ.హైదరాబాద్, బెంగళూరుతో పాటు కేరళ, చెన్నై, కోల్కతా, ఢిల్లీ, ముంబై నగరాలకు విస్తరణ ప్రణాళిక.581 మైక్రో-లెర్నింగ్ సెంటర్ల ద్వారా డ్రాపౌట్ విద్యార్థులకు విద్యా అవకాశాలు.ఇప్పటి వరకు 25,800 మందికి పైగా విద్యార్థులకు మద్దతు.అట్టడుగు వర్గాలకు వైద్య సహాయం, గృహ నిర్మాణ మద్దతు, నిరుపేద మహిళల వివాహానికి ఆర్థిక సహాయం.ఇప్పటి వరకు మలబార్ గ్రూప్ సామాజిక సేవ కార్యక్రమాలలో 282.29 కోట్ల రూపాయలు ఖర్చు.

**మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ :**

1999లో స్థాపించిన మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ మలబార్ గ్రూప్ యొక్క విభాగంగా పనిచేస్తోంది. మలబార్ గ్రూప్ లాభాలలో 5% వరకు సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తోంది. విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో ప్రాధాన్యతనిస్తూ, సమాజాభివృద్ధికి కట్టుబడి ఉంది.మలబార్ గ్రూప్ వ్యాపార లక్ష్యాలతో పాటు సామాజిక బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ, బాలికల విద్య, ఆకలి నిర్మూలన, ఆరోగ్య సంరక్షణ వంటి కార్యక్రమాలతో స్థిరమైన అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోంది.





## తెలంగాణ యువజన కాంగ్రెస్ యువ క్రాంతి బునియాది ట్రైనింగ్ క్యాంప్ లో ఎల్బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె. శివకుమార్



ఎల్బీనగర్/నగరనిజం: తెలంగాణ యువజన కాంగ్రెస్ యువ క్రాంతి బునియాది ట్రైనింగ్ క్యాంప్ లో ఎల్బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె. శివకుమార్ పాల్గొనడం విశేషంమహేశ్వరం నియోజకవర్గంలోని సోనియమ్మ కుటీరం ప్రాంగణంలో, తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కొనసాగిన "యువ క్రాంతి బునియాది ట్రైనింగ్ క్యాంప్" ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె. శివకుమార్ పాల్గొని, యువతకు కాంగ్రెస్ సిద్ధాంతాలు, నాయకత్వం, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. పార్టీ అభ్యున్నతికి యువత కృషి చేయాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ వ్యాప్తిని మరింత పెంచేందుకు ఉత్సాహంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ట్రైనింగ్ క్యాంప్‌లో వివిధ అంశాలపై రాజకీయ నిపుణులు, యువజన నేతలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. యువతలో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం, భవిష్యత్ నేతలకు మార్గదర్శిగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, యువత భాగస్వామ్యం కీలకమని నేతలు తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అమ్దాపూర్ గ్రామంలో ఎల్లమ్మ, మైసమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన లో జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డితో పాటు జ్యోతి భీమ్ భరత్



మొయినాబాద్, 19 (నగర నిజం):మొయినాబాద్ మండలం అమ్దాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ రక్త మైసమ్మ శ్రీ ఎల్లమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి మరియు రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ అనంతరం జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుత ఈ నూతనంగా నిర్మించిన దేవాయలంలో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ గ్రామ ఆడబిడ్డలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆడబిడ్డలు బోనాల కార్యక్రమం చాలా అంగరంగ వైభవంగా నిర్వహించారు అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు అని అన్నారు. అమ్మవారి చల్లని చూపు ప్రజల అందరిపై తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ఎల్లమ్మ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం పట్ల చాలా సంతోషంగా ఉందని అన్నారు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. తెలంగాణ సంస్కృతీసంప్రదా యాలకు ప్రతీక అయిన వన దేవతల పండుగల విశిష్టతను భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీ లు , ప్రజా ప్రతినిధులు మాజీ చైర్మన్లు మహిళా నాయకురాళ్ళు మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ న్యాయ సాహిత ప్రమాదకరమైన సెక్షన్ 106(1),(2) లను రద్దు చేయాలి

**రోడ్డు రవాణా రంగాన్ని రక్షించండి డిమాండ్ చేస్తూ హయత్ నగర్ ఆటో యూనియన్ నిరసన కార్యక్రమం.**



హయత్ నగర్ ,19 (నగర నిజం):హయత్ నగర్ లోని కుంట్లూరు రోడ్డు అడ్డా వద్ద తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ ధర్నాకు సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాములు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో భారతీయ న్యాయ సహితలో ప్రమాదకరమైన సెక్షన్ 106(1),(2) లను రద్దు చేయాలి రోడ్డు రవాణా రంగాన్ని రక్షించండి, రవాణా కార్మికులకు సామాజిక భద్రతా చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్మికుల డిమాండ్ ప్లే కార్డ్స్ తో నిర్వహించారు. ఎన్ వి యాక్ట్ 2019 ని రాష్ట్రంలో అమలు చేయొద్దు ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే విధంగా కేంద్ర ప్ర మీద ఒత్తిడి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ప్రభుత్వమే ఆన్లైన్ యాప్ ఏర్పాటు చేసి తక్కువ కమిషన్ తో కార్మికులకు ఉపయోగపడే విధంగా తీసుకురావాలి కేరళ తరహా లో తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రభుత్వం మీద ఆర్థిక భారం లేకుండానే చెయ్యాలి, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ఆటో క్యాబ్ బస్సు తదితర అన్ని రకాల ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వర్తింప చేయాలి, నాలుగు లేబర్ కోడ్స్ ని, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలి. ఇన్కమ్ టాక్స్ పరిధిలో లేని అసంఘటిత రంగ కార్మికులకు నెలకు 7500 జీవన భృతి చెల్లించాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీని రద్దు చేయాలి. ధరల పెరుగుదలను అరికట్టాలి ఆహార వస్తువులు మరియు నిత్యవసర వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించాలి పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంటగ్యాస్ పై కేంద్ర ఎక్స్ఛేంజ్ సుఖాన్ని ఘననీయంగా తగ్గించాలి. ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్ ఫిట్నెస్ ప్రభుత్వమే భరించాలి ప్రమాద బీమా రూపాయలు ఐదు లక్షలు ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యం మొత్తం రవాణా కార్మికులకు వర్తింప చేయాలి తదిత రెడ్డి మైండ్లపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు నక్క అశోక్ గౌడ్ యూనియన్ నాయకులు గువ్వల రమేష్ రామన్ రామణంపల్లి యాదయ్య కుర్మా రాజు సిహెచ్ చిరంజీవి డి శ్రీహరి సదా శ్రీనివాస్ వెంకటేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ డివిజన్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహింపు



నాగోల్ 19 (నగర నిజం):నాగోల్ డివిజన్‌లో హిందూ సామ్రాజ్య అధిపతి శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ లిలిచింతల అరుణ సురేందర్ యాదవ్ శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీజేపీ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని బైక్ ర్యాలీలిలిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ భారత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే శక్తి అని, ఆయన తల్లి లిలిజిజాబాయిలిలి దేశభక్తిని, ధర్మాన్ని పోషించేందుకు శివాజీని పోరాట యోధుడిగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. భరతమాత మొఘల్ పాలన కింద విలవిల్లాడుతున్న కాలంలో, శివాజీ మహారాజ్ తన ధైర్యసాహసాలతో ఆ పరిపాలనకు గండికొట్టి హిందూ సామ్రాజ్య స్థాపన కోసం నిరంతరం శ్రమించారని అన్నారు. స్వేచ్ఛ అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, లక్ష్య సాధనలో ఉన్న వ్యక్తికి అడ్డంకులు కనిపించవని, ఛత్రపతి శివాజీ మహారాజ్ చూపించిన మార్గంలో నడిస్తే ఏవైనా కష్టాలను దాటవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా జయంతిని నిర్వహించారు.

# షీల్డ్ 2025- సైబర్ రెజిలియెంట్ భవిష్యత్తుకు బలమైన అంకితభావం




హైదరాబాద్, ఫిబ్రవరి 19, 2025(నగరనిజం) : తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ సైబర్ భద్రతా సమ్మేళనం షీల్డ్ 2025 రెండవ రోజు విజయవంతంగా ముగిసింది. హైదరాబాదులోని హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమం తెలంగాణ సైబర్ భద్రతా బ్యూరో, సైబరాబాద్ పోలీస్, మరియు సొసైటీ ఫర్ సైబరాబాద్ భద్రతా మండలి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులు, పరిశ్రమ ప్రముఖులు, శాస్త్రవేత్తలు, మరియు పాలక వర్గ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని, సైబర్ భద్రతను మరింత మెరుగుపరిచే చర్యల గురించి చర్చించారు.

**సైబర్ నేరాల నివారణలో ఐ4సీ ప్రాముఖ్యత:**
ఐ4సీ (ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్) అధిపతి రాజేష్ కుమార్, తన ప్రారంభోపన్యాసంలో సైబర్ నేరాల నియంత్రణలో భారతదేశం చేపడుతున్న చర్యలను వివరించారు. జాతీయ సైబర్ నేర నివేదిక పోర్టల్ మరియు 1930 సైబర్ నేర సహాయ హెల్ప్‌లైన్ ద్వారా ఇప్పటికే 6,000 మందికి పైగా మోసపోయిన బాధితులను గుర్తించారు.

**సాంకేతిక ఆధారిత భద్రతా చర్యలు:**
లియెన్ మార్కింగ్ సాంకేతికత ద్వారా ఆర్థిక మోసాలను గుర్తించి, బ్యాంకులు ప్రతిరోజూ 67,000 వివాదాల కాల్స్‌ను పరిష్కరిస్తున్నాయి. అలాగే, క్రిప్టోకరెన్సీ ఆధారిత నేరాలను నియంత్రించేందుకు అనుమానితుల నమోదును రూపొందించడం ద్వారా రూ. 2,600 కోట్ల మోసాలను నివారించారు.

**సైబర్ భద్రతకు కఠినమైన చట్టాలు అవసరం:**
సమ్మేళనంలో రాష్ట్ర స్థాయి సైబర్ స్పందన విభాగాలు, విద్యాసంస్థల్లో తప్పనిసరి సైబర్ భద్రతా శిక్షణ, మరియు దత్తాంశ పరిరక్షణ విధానాలు వంటి చర్యలపై విశేష చర్చలు జరిగాయి. "సహయోగ్" పోర్టల్ ద్వారా హానికరమైన సమాచారాన్ని తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని నిపుణులు సూచించారు.

**తెలంగాణ సైబర్ ముప్పు నివేదిక 2025:**
సెక్యూరిటీ నిపుణులు డా. లలిత్ మోహన్ మరియు డా. బి. శ్రీరామ్ విడుదల చేసిన తెలంగాణ సైబర్ ముప్పు నివేదికను పరిశ్రమ ప్రముఖుడు విశాల్ సాల్వి సమీక్షించారు. తెలంగాణ సాంకేతికతా రంగంలో ముందుకు సాగుతున్నందున సైబర్ ముప్పులు కూడా పెరుగుతున్నాయని వివరించారు. సైబర్ ముప్పులను ఎదుర్కొనే నూతన పరిష్కారాలను అందించేందుకు సంస్థలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు.

**ముఖ్యమైన చర్చలు మరియు శిక్షణా కార్యక్రమాలు:**
– "సైబర్ నేరాల పరిష్కారం: ఫిర్యాదుల నుండి శిక్షాభియోగం వరకు"
– "కృత్రిమ మేధస్సు కాలంలో తప్పుడు సమాచారం నియంత్రణ"
– "కృత్రిమ మేధస్సు ప్రతి చోట" శిక్షణా కార్యక్రమం
– "విద్యార్థులకు డిజిటల్ భద్రతపై అవగాహన"
– క్రిప్టోకరెన్సీ మోసాలపై చట్ట అమలు సంస్థల ప్రత్యేక సమావేశం

**ముగింపు సమావేశం:**

ప్రధాన అతిథులైన జయేష్ రంజన్, జితేందర్, అవినాష్ మోహంతీ, రమేష్ కాజా, మరియు ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో కార్యక్రమం ఘనంగా ముగిసింది. సైబర్ సమగ్రతా కేంద్రం, సైబర్ రక్షణ విభాగం, మరియు భద్రతా కార్యాచరణ కేంద్రం ఆవిష్కరణలు జరిగాయి. సమ్మేళనంలో 14 రాష్ట్రాల నుండి 1,000 మందికి పైగా ప్రతినిధులు పాల్గొని, సైబర్ భద్రత పెంపొందించే విధానాలపై చర్చించారు. ప్రభుత్వ, పరిశ్రమ, మరియు విద్యా రంగాల కలయికతో, భవిష్యత్తులో మరింత భద్రతతో కూడిన డిజిటల్ ప్రపంచాన్ని నిర్మించేందుకు షీల్డ్ 2025 బలమైన పునాదిని వేసింది.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి సమావేశం



మేడ్చల్ మల్కాజిగిరి/నగరనిజం: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్, డిసిసి ఛైర్మన్ విజయేందర్ రెడ్డి బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిసి, డిఎల్ ఆర్సి సమావేశానికి అధ్యక్షత వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మూడవ త్రైమాసిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యా, గృహరుణాల లక్ష్యాలను ఆర్థిక సంవత్సర ముగింపులోగా పూర్తి చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. వార్షిక ఋణ ప్రణాళిక కింద బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఎజెండా అంశాలను సమీక్షించారు.

**2025-26 సంవత్సరానికి ప్రణాళిక ఆవిష్కరణ**
రాబోయే 2025-26 సంవత్సరానికి నాబార్డ్ ద్వారా రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్రణాళిక కరదీపికను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆవిష్కరించారు. నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం ప్రణాళికను సిద్ధం చేస్తుంది. ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక, ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేసి, లీడ్ బ్యాంక్ సహకారంతో వార్షిక జిల్లా క్రెడిట్ ప్రణాళికను రూపొందిస్తుంది. ఈ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా 2025-26 ప్రణాళికను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు.

**రుణాల అంచనా**
పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం 469.66 కోట్లు, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల కోసం టర్మ్ లోన్ 893.53 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాల కోసం 246.31 కోట్లు, అనుబంధ కార్యకలాపాల కోసం 1383.58 కోట్లు, సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థల కోసం 23042.33 కోట్లు, ఇతర ప్రాధాన్యతా రంగాలైన విద్య, హౌసింగ్, సామాజిక మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక శక్తి మొదలైన వాటికి 2121.73 కోట్లు కేటాయిస్తూ, మొత్తం ప్రాధాన్యతా రంగానికి 28157.15 కోట్ల అంచనాను నాబార్డ్ వెల్లడించింది.

**సమావేశంలో పాల్గొన్న అధికారులు**
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో పాటు అఖిల్ పున్నా (డిడిఎం, నాబార్డ్), శివ ప్రసాద్ (ఎల్డిఎం), ఆర్బిఐ సహాయ ప్రధాన మేనేజర్ లక్ష్మీ శ్రావ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, బ్యాంక్ జిల్లా సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో అన్ని బ్యాంకులు చురుకుగా రుణాలు మంజూరు చేసి 100% లక్ష్యాన్ని చేరుకోవాలని డిసిసి ఛైర్మన్ సూచించారు.